RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజ్‌గిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 80 ISSUE NO : 80 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, సెప్టెంబర్, 12, 2025 Friday, September,12, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|



## ఆ ఆఫర్లు ప్రమాదకరం

### రష్యా సైన్యంలో చేరొద్దు కేంద్రం అలర్ట్

దిల్లీ: ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో కొందరు భారతీయులు రష్యా సైన్యం తరఫున పనిచేస్తున్నట్లు పలుమార్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ అంశం కేంద్రం దృష్టికిరాగా.. ఈ నియామకాలపై గురువారం విదేశాంగశాఖ స్పందించింది. రష్యన్ ఆర్మీ ఆఫర్లు ప్రమాదకరమని హెచ్చరించింది. "రష్యా సైన్యంలో భారతీయ పౌరులను నియమించుకున్నట్లు ఉన్న నివేదికలు మా దృష్టికి వచ్చాయి.



## పొరుగు దేశాల్లో సంక్షోభం.. మన రాజ్యాంగంపై గర్వంగా ఉంది

- నేపాల్, బంగ్లాదేశ్ పరిస్థితులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గవర్నర్ల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి సూచన మేరకు సుప్రీంకోర్టు విచారణ
- గవర్నర్ల అధికారాలను సమర్థించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

ఢిల్లీ,: పొరుగు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లలో నెలకొన్న రాజకీయ సంక్షోభాలను ప్రస్తావిస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. మన రాజ్యాంగం కల్పించిన స్థిరత్వం పట్ల గర్వంగా ఉందని అభిప్రాయపడిం ది. రాష్ట్రాలు ఆమోదించిన బిల్లుల పై గవర్నర్లు నిర్ణయం తీసుకోవడా నికి కాలపరిమితి విధించే అంశం పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన అభిప్రాయంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణచేపట్టింది.



## అందరి సంగతి తేలుస్తా..

### సన్నిహితుడి హత్య తర్వాత ట్రంప్ వార్నింగ్

- ట్రంప్ సన్నిహితుడు, ప్రముఖ కన్జర్వేటివ్ నేత చార్లీ కిర్క్ దారుణ హత్య
- యూటా యూనివర్సిటీలో ప్రసంగిస్తుండగా దుండగుల కాల్పులు
- హత్యకు కారణమైన ప్రతి ఒక్కరినీ పట్టుకుంటామన్న ట్రంప్
- 'రాడికల్ లెఫ్ట్' భావజాలమే ఈ ఉగ్రవాదానికి కారణమని తీవ్ర ఆరోపణ
- చార్లీ కిర్క్‌కు నివాళిగా దేశవ్యాప్తంగా జాతీయ జెండాల అవనతం

వాషింగ్టన్: అమెరికాలో సంచలనం సృష్టించిన రాజకీయ హత్యపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. తన సన్నిహితుడు, ప్రముఖ కన్జర్వేటివ్ నేత చార్లీ కిర్క్ హత్యకు కారణమైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, అందరినీ చట్టం ముందు నిలబెడతామని ప్రతినబూనారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారితో పాటు, దీని వెనుక నిధులు సమకూర్చి, మద్దతుగా నిలుస్తున్న సంస్థలను కూడా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

### - రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి.

## 13న ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన



న్యూఢిల్లీ, : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి: కెటిఆర్



**హైదరాబాద్, తెలంగాణ దిశ:** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణ మయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశిం చిన ట్లు-పరీక్ష ను మళ్లీ నిర్వహించాలని, అవకత వకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదిక గా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మ,నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్.









## ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తాం


- మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తా
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, తెలంగాణ దిశ :** సెప్టెంబర్ 11:మంథని నియో జకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృ ద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమ లు చేస్తూ విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తానని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువా రం మంథని మున్సిపాలిటీలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మిం చనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.



# డిఏఈలో వృత్తిపరమైన వైద్య పరీక్షల ప్రామాణీకరణపై వర్క్ షాప్




**హైదరాబాద్, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** :న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్సి), హైదరాబాద్, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ (ఎఆర్బి) సంయుక్త ఆధ్వర్యంలో "డిఎఈ యూనిట్లలో వృత్తిపరమైన కార్మికుల వైద్య పరీక్ష కోసం "ప్రామాణీకరణ ఏకరూపత" అంశంపై గురువారం ఒక ప్రత్యేక వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట శాస్త్రవేత్త, ఎఈఆర్బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ బి చాప్లే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాన్ని ప్రస్తావిస్తూ "2070 నాటికి నెట్ జీరో" సాధించడానికి భారతదేశం తీసుకున్న నిబద్ధతపై దృష్టి సాధించినట్లు తెలిపారు. పనితీరు మెరుగుదల కోసం ఉద్యోగుల ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తు చేసిన ఆయన, ఆరోగ్యం, భద్రతపై చర్చించవచ్చునన్నారు. సభకు అధ్యక్షత వహించిన హైదరాబాద్ ఎన్ఎఫ్సి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్, ఆటోమేషన్, ప్రాసెస్ సవరణలు, ప్రామాణిక ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (%వా్రా% లు) అనుసరించడం ద్వారా ఉద్యోగుల శ్రేయస్సును కాపాడాల్సిన అవసరాన్ని వివరించారు. ఉద్యోగులందరికీ వంద శాతం వైద్య పరీక్షలు జరపడం పట్ల ఎన్ఎఫ్సి వైద్య అధికారులను ప్రశంసించారు. ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ కమిటీ చైర్మన్ డాక్టర్ పిటివి నాయర్ (ఓహెచ్ఎస్ సి), ఏఈఆర్ బి, ఓహెచ్ఎస్ సంబంధిత సమస్యలపై సమగ్ర అవలోకనం ఇచ్చారు. అలాగే ఓహెచ్ఎస్ సి, ఏఈఆర్ బి సభ్యుల కార్యదర్శి డాక్టర్ డిప్టెండు దాస్ వృత్తిపరమైన ఆరోగ్య భద్రతా అంశాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.

ఈ వర్క్షాప్లో అన్ని %ణాూజు% యూనిట్ల నుండి వచ్చిన యూనిట్ అధిపతులు, ఎన్ఎఫ్సి సీనియర్ అధికారులు, సర్జన్లు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు సహా వంద మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వృత్తి పరమైన గాయాలు, నివారణ, పునరావాసం, కంటి గాయాల నివారణ విధానాలు, ప్రీ- ఎంప్లాయ్మెంట్ చెక్-.అప్ (పిఈసీ) లో మానసిక అంచనా ప్రాముఖ్యత, వృత్తి ఆధారిత వాస్కులర్ వ్యాధులపై ప్రముఖ నిపుణులు ప్రదర్శనలు ఇచ్చారు.

ఈ వర్క్షాప్ ద్వారా వృత్తిపరమైన వైద్య పరీక్షల్లో ఏకీకరణతో పాటు ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు అనుసరించాల్సిన కొత్త పద్ధతులపై స్పష్టత లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# క్యాబ్ అండ్ స్కూల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** :క్యాబ్ అండ్ స్కూల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కోరారు. గురువారం ట్రాన్స్ పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్, క్యాబ్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్ (ఎఐటియుసి) కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఎఐటియుసి అని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం నగరంలోని క్యాబ్, డ్రైవర్లు స్కూల్ కాలేజీల పిల్లల రవాణ కోసం వాహనాలు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వారి హక్కుల సాధనతో పాటు సౌకర్యాల కల్పనకు నిరంతరం అండగా ఉంటామని తెలిపారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లతో పాటు అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్, వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు, ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం, 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం రూ. 36 వేలు నిర్ణయిస్తూ జిఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ప్రవీణ్, అధ్యక్షులుగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులుగా మేకల శ్రీనివాస్, కార్యదర్శిగా మురళి, సహాయ కార్యదర్శిగా పెంటారెడ్డి, కోశాధికారిగా గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్ రావులతో పాటు మరో 7 గురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, మండల అధ్యక్షులు హరినాథ్ రావు, నాయకులు దుర్గయ్య, డప్పు రామస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ గాంధీనగర్ లో విద్యుత్ అధికారుల బస్తీ పర్యటన

## - టీజీఎస్ పిడిసిఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీఅలీ





**కాప్రా, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** :విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో పర్యటించారు. కాలనీలలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. టీజీఎస్ పిడిసిఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీఅలీ, కంపెనీ డైరెక్టర్ (ఆపరేషన్) నరసింహ, జోనల్ చీఫ్ ఇంజనీర్ కామేష్, హబ్సిగూడ సర్కిల్ ఎస్ఈ ప్రతిమ షోమ్, లోకల్ సైనిక్ పురి డిఈ అన్వర్పాషా, ఏడిఈ రామ్మూర్తి, లోకల్ ఏఈ సత్యనారాయణ, సీనియర్ లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ ఇన్ స్పెక్టర్ కాశీరాం, లైన్ మెన్లు వెంకటేష్,శివ కిరణ్, రవి తదితరులు పర్యటనలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత కొన్ని నెలలుగా వారానికి ఒక సారి బస్తీలలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా బస్తీలో ఉన్న విద్యుత్ సమస్యలను బస్తీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. మహేష్, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి. సత్యనారాయణ బస్తీలో విద్యుత్ తీగల స్థానంలో కేబుల్ బంచ్ లు ఏర్పాటు, నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల తొలగింపు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల అంచున ఉన్న 11 కెవి తీగలు సవరించాలని అధికారుల దృష్టికితీసుకువచ్చారు.సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ముషారఫ్ ఫారుఖీఅలీ ఆదేశించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్. కుమార్, జి. కృష్ణ, నరేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** : బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామం సర్వేనెంబర్ 23 3/15 లో ని ప్రభుత్వ స్థలంలో నిర్మించినవిల్లాలను వెంటనే రెవెన్యూ అధికారులు తొలగించాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్థలం ప్రక్కనే ఉన్న ప్రైవేటు స్థలమైన 274లో నిర్మాణ అనుమతి పొంది ప్రభుత్వ స్థలమైన 233/15లో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ విషయం స్థానిక రెవెన్యూ సిబ్బందికి, అధికారులకుతెలిసే జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# జర్నలిస్ట్ రాము కుటుంబానికి టీఎస్ జెయు నేతల పరామర్శ



**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల జర్నలిస్ట్ సోన్నారి రాము తండ్రి స్వర్గీయ సోన్నారి సమ్మయ్య ఇటీవల మరణించగా గురువారం దశదిన ఖర్మ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యుజె)(ఐ) నేతలు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# రూ.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## - జగదీశ్వర్ గౌడ్






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ)** : శేరిలింగంపల్లిలోని మాదాపూర్, హాఫీజ్ పేట డివిజన్ల పరిధిలో రూ. 19. 27 కోట్ల విలువ చేసే వివిధ రకాల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే, పీయేసీ ఛైర్మన్ అరికపూడి గాంధీతో కలిసి కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ మాదాపూర్ కార్పొరేటర్ వి. జగదీశ్వర్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని చంద్రనాయక్ తండా, కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీలలో రూ. 9 కోట్ల 60 లక్షల 10 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా నిధులు మంజూరీ చేశామని ఎమ్మెల్యే గాంధీ చెప్పారని జగదీశ్వర్ గౌడ్ వివరించారు. చంద్రునాయక్ తండా, కాకతీయ హిల్స్, అయప్ప సొసైటీల్లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, వరద నీటి కాల్వ, ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేసుకోవడం కాలనీ వాసులకు ఉపశమనం కలిగించిందని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని అన్నారని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని గుర్తు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ తో పాటు అసోషియేషన్ ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వి వదిలి వేయడంపై నిరసనగా సిపిఐ నిరసన ప్రదర్శన

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ):** రోడ్డును తవ్వి వదిలి వేయడంపై నిరసనగా సిపిఐ పార్టీ నేతలు నడిరోడ్డుపై పార్టీ జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ ఇంద్రన్న కాలనీ చర్చి గల్లీలో గత 15 రోజుల క్రితం రోడ్డును తవ్వి తిరిగి నిర్మించకుండా అలాగే వదిలేశారు. దీంతో పలు మార్లు అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లిన వారు పట్టించుకోకపోవడంతో స్థానిక సిపిఐ నేతలు ఎర్రజెండాలతో నడిరోడ్డుపై గురువారం నిరసన వ్యక్తం చేశారు.

ఈ విషయమై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో చర్చి గల్లీలో రోడ్డుకు రూ. 25 లక్షలు కేటాయిస్తే రోడ్డు కొంత నిర్మించి, మరికొంత పని పూర్తి చేయకుండానే వదిలి వెళ్లారని ఆరోపించారు. ఈ విషయమై అధికారులను పలుమార్లు విన్నవించిన కాంట్రాక్టర్ సగం పని చేసి వెళ్ళిపోయాడంటూ



సమాధానాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

33వ డివిజన్ లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశి యాదయ్య, పోన కంటి దస్తగిరి, కే మల్లయ్య, రాము, యాదమ్మ, నరసింహ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# హయత్ నగర్ లో పుట్టగొడుగుల్లా అక్రమ షెడ్లు..!!

## చోద్యం చూస్తున్న సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
## టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో అక్రమ షెడ్ల నిర్మాణం









**ఎల్ బి నగర్, సెప్టెంబర్ 11,(తెలంగాణ దిశ):** జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులా అండ దండలతో రాత్రికి రాత్రి చెట్లు వెలుస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడుతుందని విమర్శ వినపడుతుంది.

నాగోల్ ఆర్టీఓ కార్యాలయం పక్కన ప్రధాన రోడ్డులో అక్రమ నిర్మాణం కనిపిస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంత పట్టడం లేదు. హయత్ నగర్ సర్కిల్ నాగోల్ టు ఎల్ బి నగర్ వెళ్లే మెయిన్ రోడ్డులో మ్యాక్స్ షోరూం పక్కన భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే టౌన్ ప్లానింగ్ విభాగంలో పేరుకుపోయిన అవినీతి కారణంగా అక్రమ నిర్మాణాలతో ఖజానాకు గండి పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిన హయత్ నగర్ సర్కిల్ నాగోల్ డివిజన్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.


నాగోల్ టు ఎల్బీనగర్ వెళ్లే మెయిన్ రోడ్డులో రాత్రికి రాత్రి అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్న పట్టించుకునేనాథులే కరువయ్యారు. అలాగేనాగోల్ అక్రమ షెడ్ల నిర్మాణాలపై గతంలో ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన..చూసి చూడనట్టు వివరించడం ఎంతవరకు సమంజసం..? మని ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ షెడ్ నిర్మాణాలపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంపాదకీయం

## ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైంది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎపుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ య ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి. కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడు లో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొచ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీటర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది. సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు. ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి. పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండ దు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి. మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి. రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉ న్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా. ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది. రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 3-4 రె ట్లు ఎక్కువగా ఉంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి -400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది. ఇది సాధారణంతో పోలిస్తే 10 రె ట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవా రం ఆర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్‌నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేళీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది. ఇది కచ్చితంగా సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు. ఇలాంటివి ప్రకృతి వైపరీత్యాల వల్లే ఎక్కువగా సంభవిస్తున్నాయి. బెంగాల్ బేలో ఏర్పడిన సైక్లోనిక్ స ర్క్యులేషన్ కారణంగా తెలంగాణలో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. నివాస ప్రాం తాలు, రవాణా మార్గాలు, రైల్వే లైన్లు, కాలువల గుండా తీవ్ర వరదలు సంభవించాయి. అనేక నివాసాలు, వాహనాలు, రోడ్లు, పంటలు, సామాజిక ఆస్తులు ప్రభావితమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎ ఫ్ సహాయక బృందాలు కాపాడటం లో నిమగ్నమ య్యాయి. విపరీత వర్షాలు వ చ్చిన సమయంలో సమాజానికి ఇబ్బంది లేకుండా, అలాగే వరద నీరు వృథా కా కుండా ఆ నీటిని ఒడిసిపట్టుకునే ఉ పాయాలపై నిరంతరం దృష్టి ఉంచాలి. నాలా ల పునరుద్ధరణ, కాలువల్లో వ్యర్థాలు, ఆక్రమణల తొలగింపు వంటి సంస్కరణలతో జల ప్రవాహాలను సులభం చేయాలి. రాజధాని మొదలు చిట్ట చివరి టౌనూ, మం డలం వరకూ ఆసాంతం ప్రకృతి ధర్మానికి అనుగుణంగా ప్రణాళికా యుక్తి కావాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి నియామకం పట్ల హర్షం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన కొల్లి మాధవి నియామకం పట్ల బిజెపి జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు వై. చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం కొల్లి మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత నిచ్చే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. అట్టడుగు స్థాయిలోని ప్రజలకు సేవలు అందించడంలో ఆమె సఫలీకృతమయ్యారని వారు అన్నారు.

పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కరించాలని సూచించారు. 2028 అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు మీడియా కన్వీనర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ రంగంలో ఐటీ, డిపిఓ పోస్టు భర్తీ కోసం జాబ్ మేళా

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 11, (తెలంగాణ దిశ) :** ఇంటర్ విద్యార్థులకు (2024,25 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న వారికి) హెచ్ సిఎల్ టెక్ బీ ఆధ్వర్యంలో ఈ నెల 13న శనివారం సాఫ్ట్ వేర్ రంగంలో ఐటీ, డిపిఓ పోస్టు భర్తీ కోసం కూకట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డిఐఈఓ కిషన్, సంస్థ ఇంచార్జి రాఘవేంద్ర తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ సిఇసిబైపిసి హెచ్ ఈసీ గ్రూపులలో2024, 25లో 75 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు మేళాకు హాజరు కావ చ్చునని సూచించారు. అభ్యర్థులు పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఇంటర్మీడియట్ పాస్ ఆన్ లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో తీసుకురావాలని సూచించారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్‌కు :https://bit.ly సంప్రదించవచ్చు. హెచ్. సి.ఎల్ ఎరియా ప్రతినిధి రాఘవేంద్ర **90635 64875, 79818 34205, 76740 07616** లలో సంప్రదించాలని తెలిపారు.

## పనులు పరిశీలించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, తెలంగాణ దిశ :** గణేష్ విగ్రహాలు నిమజ్జనానికై తరలి వెళ్తున్న క్రమంలో రోడ్డులల్లో గుంతలు పూడ్చుడానికి వివిధ నిమజ్జన ప్రాంతాలలో చదును చేసి మొరం, డస్ట్ పోయడానికి సిసి రోడ్డులలో కూడా గుంతలు పూడ్చుడానికి మున్సిపల్ సాధారణ నిధులనుండి అత్యవస రంగా టెండర్లు పిలిచి కేటాయించిన 60 లక్షల డెబ్బై అయిదువేల రూపాయల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. విద్యానగర్ శ్రీరాంనగర్ కాలనీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున రాత్రి పగలు అని చూడకుండా వెంటనే పూర్తి చేయాలని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లను ఫోన్ ద్వారా పురమాయించారు.

## ప్రకృతి విపత్తుల పంట నష్టం ప్రతిపాదనలు ఇవ్వండి



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ:** ప్రకృతి విపత్తుల కారణంగాదెబ్బతిన్నపనులకు, పంటలకు ప్రతిపాదనల ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో వర్షాలు, వరదల వల్ల జరి గిననష్టంప్రతిపాదనలు తయారు చేయు అంశంపై రెవెన్యూ, పంచా యతీరాజ్, ఇరిగేషన్,వైద్య,విద్యా, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణలో భాగంగా దెబ్బతిన్న పనులు మరమ్మతులు, పరిహారా న్ని అందుచేయుటకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు.

## రామప్ప ఆలయాన్ని సందర్శించిన విదేశాంగ శాఖ అధికారులు



**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** భారత విదేశాంగ శాఖకు చెందిన సా న్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, ఐఎఫ్ఎ స్,బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎ స్ఉన్నతాధికారులు ప్రసిద్ధ రామప్ప దేవాలయాన్నిసందర్శించారు. ఈ సందర్భంగా వారు రామప్ప దేవాలయ చారిత్రకప్రాముఖ్యత, విశిష్ట శిల్పకళానైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆల య అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదా లను అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ వివరించగా ఆలయశిల్పకళా అద్భుతంగా ఉందని కొనియాడా రు. కాకతీయుల వారసత్వ సంపదను ప్రతిబింబించే ఈ అద్భుత కట్టడం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన దేవాలయాన్ని దర్శించుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తల వంచే తరం కాదు - తల ఎత్తే తరం కావాలి



ఇటీవల ఒక పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు హాజరయ్యాను. విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచడానికి ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పిల్లల వ్యక్తిత్వ వికాసంపై చర్చించగలగడం అభినందనీయం. కానీ అదే వేదికపై చోటు చేసుకున్న ఒక ప్రక్రియ నన్ను తీవ్రంగా ఆలోచింపజేసింది.

పిల్లలను తల్లిదండ్రుల పాదాలకు మొక్కించటం, పాదాలు ముద్దాడమని చెప్పటం కనిపించింది. అది స్వచ్ఛందంగా జరగలేదు. అది ఆ చిన్నారుల మొహాలలో స్పష్టంగా కనిపించింది.

దక్షిణ భారత సంస్కృతిలో ఇది అనూహ్యం. బెంగాల్ వంటి ఉత్తర భారత ప్రాంతాల్లో కొన్ని కుటుంబాలలో ఉండే సంప్రదాయాన్ని, మన సమాజంలో బలవంతంగా ప్రవేశపెట్టడమా? అనిపించింది. అంతే కాదు, ఉపాధ్యాయులకు పాదాభివందనం చేయించడాన్ని కూడా చూశాను. ఇవన్నీ కలిపి చూస్తే, విద్యా వ్యవస్థను అర్థం చేసుకునే మార్గాన్ని, దాని లక్ష్యాన్ని తిరస్కరించే సంకేతంగా అనిపించింది. ఇది మన పిల్లలపై విధేయతను రుద్దే ప్రయత్నంగా పురాతన సంస్కృతికే తిరిగిపోతున్న సంకేతంగా అనిపించింది.

గౌరవం అనేది ఒక భావం: గౌరవం అనేది హృదయంలోని భావం. కేవలం శారీరక చర్యలలో లేదా బాహ్య ఉపచారాలలో ఉండదు. ఒక విద్యార్థి తన గురువును లేదా తల్లిదండ్రులను గౌరవించడానికి పాదాభివందనం చేయవలసిన అవసరం లేదు. గౌరవం అనేది వారి సలహాలను ఆదరించడం, వారి నుండి నేర్చుకోవడం, వారి బోధనలను జీవితంలో ఆచరించడం ద్వారా వ్యక్తమవుతుంది. ఆధుని క సమాజంలో, గౌరవం బాహ్య చర్యలకు పరిమితం కాకుండా, ఆలోచనలు, చర్యలు, సమానత్వ భావనల ద్వారా వ్యక్తమవ్వాలి.

సమ న్యాయానికి నిలబడే పౌరులే అవసరం: ఆధునిక విద్యా వ్యవస్థ లక్ష్యం కేవలం అక్షరాస్యతను అందించడం మాత్రమే కాదు, సమాజంలో న్యాయం, సమానత్వం, పురోగతిని సాధించగల పౌరులను తయారు చేయడం. నిలబడి మాట్లాడే విద్యార్థులు అన్యాయాన్ని ఎదిరించగలరు. సామాజిక సమస్యలపై తమ గొంతును వినిపించగలరు. సమాజంలో సానుకూల మార్పులను తీసుకురాగలరు. సామాజిక సంస్కర్తలైన రాజా రామ్మోహన్ రారు, జ్యోతిబా పూలే వంటి వారు అంధ విధేయతకు లొంగకుండా, సమాజంలో మార్పు తీసుకువచ్చారు.

పిల్లల అభివృద్ధికి స్వేచ్ఛ, సంభాషణ ముఖ్యం: పిల్లల మానసిక, బౌద్ధిక అభివృద్ధికి స్వేచ్ఛ, సంభాషణ అత్యంత కీలకం. విద్యార్థులు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడం, ప్రశ్నలు అడగడం, చర్చలలో పాల్గొనడం ద్వారా వారి వ్యక్తిత్వం బలపడుతుంది. గురువులు, తల్లిదండ్రులు విద్యార్థులతో సంభాషణను ప్రోత్సహించాలి, వారి ఆలోచనలను గౌరవించాలి. ఇది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తుంది.

పాదపూజలు భయం ఆధారంగా ఏర్పడతాయి: పాద పూజలు, తల వంచడం వంటి ఆచారాలు కొన్ని సందర్భాలలో భయం లేదా సామాజిక ఒత్తిడి ఆధారంగా జరుగుతాయి. పిల్లలు తాము తక్కువవారు, పెద్దవారు అత్యంత శక్తివంతులు అనే భావన పెరుగుతుంది. ఇది వారి అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. భయం ఆధారిత సంబంధం తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులూ ప్రేమకు ప్రతిరూపాలుగా కాకుండా, శాసించే అధికారులుగా కనిపించటం ప్రారంభమవుతుంది. విమర్శనాత్మక ఆలోచనకు అడ్డుపడటం వల్ల పిల్లలు ఏ విషయాన్నైనా ప్రశ్నించే ధైర్యం కోల్పోతారు. ''పెద్దవారు చెప్పిందే నిజం'' అనే అభిప్రాయం అలవాటవుతుంది. ఇవి నిజమైన గౌరవం లేదా ప్రేమను సూచించక పోవచ్చు. నిజమైన గౌరవం అనేది పరస్పర అవగాహన, ప్రేమ, ఆదరణ ద్వారా వ్యక్తమవుతుంది. విద్యార్థులు భయం కారణంగా కాకుండా, ప్రేమ-గౌరవ భావనతో తమ గురువులను, తల్లిదండ్రులను ఆదరించాలి. ఈ విధమైన గౌరవం వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయదు, బదులుగా వారిని బలోపేతం చేస్తుంది. సంప్రదాయాలపై ఆధారపడి అధిపత్యాన్ని కొనసాగించాలనే యత్నం ఇప్పటి రాజకీయ వర్గాల్లో పాత విలువలు, గురుకుల పద్ధతులు, ధార్మిక విశ్వాసాలు అనే పేర్లతో ఆధిపత్య నిర్మాణాలను తిరిగి బలపరచే ప్రయత్నం జరుగుతోంది. ఇది కేవలం సంస్కృతి పరిరక్షణ కాదు, అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ప్రయత్నం. ప్రశ్నించే పిల్లలు బదులుగా విధేయత చూపే తరం కావాలన్న లక్ష్యం ప్రస్తుతం విద్యా విధానంలో పిల్లలు నిశ్శబ్దంగా ఉండాలని, ఉపాధ్యాయుడి మాటే శాసనంగా తీసుకోవాలని సూచించే మార్గాలు పెరిగాయి. ఇది కొత్త తరం ప్రజల్లో విమర్శనాత్మక ఆలోచనను అణిచివేస్తుంది. అలాంటి తరం ప్రభుత్వాన్ని ప్రశ్నించదు, సమాజపు తేడాలను ఎత్తి చూపదు, నియంత్రణను అంగీకరిస్తుంది. ఇది ఒక విధమైన సామాజిక మౌనాన్ని బలపరచే విధానం. భారతదేశంలో పాలక వర్గాలు, రాజకీయ శక్తులు "సంస్కృతి" అనే పదాన్ని బలంగా వాడుతున్నాయి. ఇది నిజంగా ప్రజల జీవన విధానాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో కాకుండా, ప్రాచీన సంప్రదాయాల పేరుతో కుల ఆధారిత, అధికార వర్గాలకు అనుకూలమైన విలువలను తిరిగి తీసుకురావాలన్న ప్రయత్నంగా మారుతోంది. నూతన జాతీయ

విద్యా విధానంలో 'గురుకుల పద్ధతి'కి ప్రాధాన్యత ఇవ్వడం, ప్రాచీన సంస్కృత గ్రంథాలపై దృష్టి పెట్టి భారతీయతను నినాదంగా మార్చడం చూస్తుంటే%ఔ%జ్ఞానం పెద్దవారి వద్ద ఉండాలి, పిల్లలు వినాలనే పద్ధతికి దారితీసేలా వుంది. ఇది సమానత్వాన్ని అంగీకరించని బ్యాంకింగ్ మోడల్ విద్యను ప్రోత్సహిస్తుంది.

ఈ చర్యల వెనక దాగిన భావజాలాన్ని ప్రశ్నించాలి: ఈ విధమైన చర్యలు "సంస్కృతి", "గౌరవం", "ధర్మం" అనే పేర్లతో సమాజంలో అమలవుతున్నప్పటికీ, దీని వెనుక ఉన్న అసలైన ఉద్దేశం ఏమిటి? అధికారాన్ని, అధిపత్యాన్ని కొనసాగించాలనే ప్రయత్నమా? పిల్లల ఆలోచనా స్వేచ్ఛపై పట్టు సాధించాలన్న లక్ష్యమా?

సమానత్వాన్ని భయపెట్టే తత్వాలతో తుడిచేయాలన్న సంకల్పమా? ఈ ప్రశ్నలు సమాజం మొత్తం చర్చించాల్సినవి. 'పిల్లలకు తల వంచే శిక్షణ కంటే, నిలబడి మాట్లాడే శక్తి కావాలి. పాఠశాలలు పిల్లల చేత పాదపూజలు చేయించే కార్యక్రమాలను నిలిపివేయాలి. తల్లిదండ్రులపై ప్రేమను వ్యక్తీకరించాలంటే-మాటల్లో, చేతల్లో, మనసులో చూపాలి- తల వంచే శరీర చర్యల ద్వారా కాదు' అనే సందేశంతో కేరళ బాలసంఘం ఇచ్చిన పిలుపు ఆచరణీయమైనది.



## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

### ఏజెన్సీలోని ప్రధాన రహదారులకు శాఖపరమైన అడ్డంకులు తొలగిస్తాం

### మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

**మహబూబాబాద్, తెలంగాణ దిశ :** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటామని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు. రోజున కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాల యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలుపుతూ , గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేం దుకు కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం గుంజేడు దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా త్వరలోఏర్పాటు చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి ప్రధాన రహదారులను త్వరలోనే పూర్తి చేస్తాం, యూరియా పట్ల రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాత్రి సమయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన యూరియా మనకు సరిపడా రాకపోవడం వల్ల కొరత అనేది ఏర్పడుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 6గ్యారేంటి లను తప్పక అమలు చేస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క, నేను కలిసి కృషి చేస్తాం అని తెలిపారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, ప్రధాన అనుచరుడు ఎస్. కె సల్మాన్ పాష, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, భూర్క నరేందర్, కళ్యాణ్, బోడ ఈర్య, హలవత్ సురేష్, చెన్నూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, తెలంగాణ దిశ: నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరై న 61 మంది కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపే ట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శికుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ అఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అవసరాలే లక్ష్యంగా మ్యాట్రిమోనీ మోసాలు

### సైట్లలో పేర్లు నమోదు చేసుకున్నవారే టార్గెట్

### డేటా ఆధారంగా మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు

### నగరంలో పెరుగుతున్న బాధితులు



హైదరాబాద్ : మ్యాట్రిమొని వెబ్‌సైట్‌లో పరిచయమైన యువతి మాటలు నమ్మిన యువకుడు సైబర్‌నేరగాళ్ల చేతిలో రూ. 11లక్షలు కోల్పోయాడు. పంజాగుట్టకు చెందిన యువకుడికి రెడ్డి మ్యాట్రిమొని సైట్‌లో ఓ యువతి పరిచయమైంది. తాను స్కాట్‌లాండ్‌లో ఉంటున్నానని చెప్పి వాట్సాప్‌లో చాట్‌చేస్తూ పరిచయం పెంచుకుంది. క్రిప్టో ట్రేడింగ్ ద్వారా ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చుని చెప్పి పెట్టుబడి పెట్టించింది. విత్ డ్రా ఆప్షన్ లేకపోవడంతో ఆ యువతిని సంప్రదించే ప్రయత్నం చేయగా ఆమె స్పందించలేదు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించి సైబర్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ బహదూర్‌పురాకు చెందిన ఓ వ్యాపారవేత్త ఓ మ్యాట్రిమొనీ సైట్‌లో వధువు కావాలంటూ పోస్ట్‌పెట్టాడు. దీనికి వెంటనే ఓ యువతి రిట్కప్లై ఇచ్చి తాను పాకిస్తాన్‌కు చెందిన నటిగా పరిచయం చేసుకుంది. కొన్నిరోజుల తర్వాత ఆమె సోదరినంటూ మరో యువతి బాధితుడిని సంప్రదించింది. ఈ ఇద్దరు యువతులు కలిసి తమ కుటుంబసభ్యులకు అనారోగ్యం, రోడ్డు ప్రమాదాలు అంటూ బురిడీ కొట్టించి అతని దగ్గర నుంచి రూ. 22లక్షలు వసూలు చేశారు. చివరకు ఓ రోజు ఆ యువతి ఫోన్ స్విచాఫ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. చిక్కడపల్లికి చెందిన 68ఏళ్ల విశ్రాంత ఉద్యోగి, భార్య చనిపోవడంతో తోడు కోసం మ్యాట్రిమొని సైట్‌ను ఆశ్రయించారు. తన వివరాలు నమోదు చేసుకుని అనుకూలమైన వారికోసం అన్వేషించారు. అతని ప్రొఫైల్ చూసిన ఓ మహిళ బాధితుడికి ఫోన్‌చేసి మాట్లాడి ఆ తర్వాత అతనితో చాటింగ్ చేసింది. పలురకాలుగా చెప్పి నమ్మించింది. కొన్నిరోజుల తర్వాత తనకు రకరకాల అవసరాలు ఉన్నాయని చెప్పి పలు దఫాలుగా రూ. 7. 75లక్షలు కొట్టేసింది. మరో లక్ష కావాలని అడగడంతో ఆయనకు అనుమానం వచ్చి లబోదిబోమన్నారు. హైదరాబాద్ నగరంలో వరుసగా వెలుగుచూస్తున్న మ్యాట్రిమోనీ మోసాలలో కొన్ని సంఘటనలు మాత్రమే ఇవి. ఈ తరహా మోసాలకు సంబంధించి వారానికి రెండు, మూడు కేసులు నమోదవుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. ప్రధానంగా పెళ్లి సంబంధం కోసం వివిధ సైట్లలో పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలను సేకరిస్తున్న సైబర్‌నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. మంచి ఉద్యోగం చేస్తూ 30ఏళ్లు దాటినా పెళ్లికానివారు, రెండో పెళ్లి సంబంధం కోసం పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిని టార్గెట్ చేస్తున్నారు. ముగ్గురు నలుగురు ముఠాగా ఏర్పడి, యువతులతో మాట్లాడించి పెళ్లికి ఆసక్తి కనబరుస్తున్నామని చెప్పి వారిని ఆకర్షిస్తూ మోసం చేస్తున్నారు.

మోసాలకు కేరాఫ్..!: కొన్ని మ్యాట్రిమోనీ సైట్లు మోసాలకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయని పోలీసులు చెబుతున్నారు. తాము చాలావరకు వాటిపై నిఘా పెట్టినా బాధితుల అవసరాలను బట్టి మోసాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. వివాహ సంబంధిత వెబ్‌సైట్లలో పేర్లు, తమ బయోడేటా నమోదుచేసిన తర్వాత వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టా వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కొందరు సంప్రదిస్తున్నారు. వారు తమ ప్రొఫైల్ పంపించడంతో పాటు అందులో ఇంటర్నేషనల్ నెంబర్లు పెట్టి తాము విదేశాల్లో ఉన్నట్లు నమ్మించి వాట్సాప్ కాల్ ద్వారా ఆకర్షిస్తున్నారు. మరికొందరు ఫేక్ ప్రొఫైల్ పెట్టి తమ అవసరాలు తీరినతర్వాత స్పందించడం మానేస్తున్నారు. మ్యాట్రిమొనీ సైట్ల నిర్వాహకులను కూడా తాము అలర్ట్ చేస్తున్నామని, అయితే వచ్చే ప్రొఫైల్స్‌ను ఎంత సెక్యూరిటీతో ఉంచినా సైబర్ నేరగాళ్లు ఆయా కంపెనీలలో కొందరితో కుమ్మక్కై డేటా తీసుకుంటున్నారని పోలీసులు చెప్పారు. తాము వివరాలు ఇచ్చిన తర్వాత వచ్చే ప్రొఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సైట్ల నిర్వాహకులతో నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు పోవాలని, ఎవరైనా ముందుగా డబ్బులు అడిగితే వెంటనే తమను సంప్రదించాలని సైబర్ పోలీసులు చెప్పారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన... రాణా

**నర్సంపేట, తెలంగాణ దిశ :** మృతు రాలి కుటుంబాన్ని బారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరమార్శించారు. బిజెపి నల్లబెల్లి మండల కార్యదర్శి పున్నం కృష్ణ మూర్తి తల్లి పున్నం నర్సమ్మ మృతి చెందిన విషయం తెలుసు కొని వారి స్వగృహానికి కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు తడుక వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,కోశాధికారి మురికి మనోహర్,సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వాతలు,బూత్ అధ్యక్షులు దేస్లా, మండల నాయకులు సాంబయ్య, సారయ్య,నాగిరెడ్డి గారు పాల్గొన్నారు.



## భగ్గుమంటున్న బంగారం

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** బాబోయ్ బంగారం భగ్గుమంటోంది. సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎగబాకుతోంది. ఆగస్టు నెల చివరి పది రోజుల్లోనే భారతదేశంలో బంగారం ధర 100 గ్రాములకు రూ. 30,000 కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఇటీవలి నెలల్లో జరిగిన అతిపెద్ద ర్యాలీలలో ఒకటి అని పలువురు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.. వచ్చే సీజన్‌కు ముందు ఎక్కువ మంది బంగారం, వెండిని కొనుగోలు చేస్తారనే అంచనాలు ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి కారణం. అంతేకాదు.. దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నం దున వినియోగదారుల డిమాండ్ పెరగడం వల్ల భారతదేశంలో బంగారం ధరలు చారిత్రాత్మక స్థాయికి పెరుగుతా యని నిపుణులు అంచనా వేస్తున్నారు. 24క్యారెట్ల బంగారం అత్యంత ఖరీదైన బంగారం. దీనిని సాధారణంగా పెట్టుబడి ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇకపోతే, 22 క్యారెట్ల బంగారం, 18 క్యారెట్ల బంగారం ప్రధానంగా ఆభరణాల కోసం ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధర లక్షా పదివేల రూపా యల చేరువకు వచ్చేసింది. బంగారం ధర విపరీతంగా పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. సెప్టెంబర్ మూడవ తేదీ బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 1,06,100లకు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 97,260లుగా ఉంది. 18 క్యారెట్లతో ఉండే 10గ్రాముల



బంగారం ధర రూ. 79,580లు పలుకుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ. 1,06,250లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 97,410లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ. 1,06,100లుగా ఉంది. అదే 22 క్యారెట్ల ధర రూ. 97,260 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ. 1,06,100ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 97,260 గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ. 1,06,100లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ. 97,260 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ. 1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ. 97,260 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ. 97,260 లుగా ఉంది. ఇక, ఇవాళ్టి వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి కూడా పరుగులు పెడుతోంది. వెండి గ్రాము ధర రూ. 136. 20లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,36,200లు ధర పలుకుతోంది.

# పోటీకి సై అంటున్న యువత

**మహబూబ్ నగర్, తెలంగాణ దిశ :** స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పం చ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామా ల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అను గుణంగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటేస్వతంత్రం గానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. గ్రా మాల వారిగా ఉన్న ఓట్లను పరిశీలిస్తూనే ఆ యా వర్గాల వారితో మంతనాలు జరుపుతూ పోటీకి సన్నద్ధమవుతున్నారు. గతం లో పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు ధీటుగానే పోటీ చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఉన్నత విద్యావంతులతో పాటు వ్యాపారాల్లో ఉన్నవారు ఈ పదవులపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలు చేస్తున్నా రు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కలుస్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు. వనపర్తి, గద్వాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పె ట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవు తున్నారు. గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వ హిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్ర యత్నాలు చేస్తు న్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎ స్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుం చి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులను కలు స్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వ హించేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వనపర్తి, గద్వాల జిల్లా పరిధిలో ఈ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టెందుకు అధికారులు ఆ దిశగా తమ పనులను చేసుకుంటున్నారు. ఆయా జిల్లాల పరిధి లో గ్రామాలకు అనుగుణంగా ఓటరు జాబి తా లను ప్రకటించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల పనులకు సంబందించిన ఆ ర్డర్ పనిని పూర్తి చేసే దిశలో ఉన్నారు. ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ ను ప్రకటించి ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వి ధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు . గ్రా మాల్లో సర్పంచ్ ఎన్నికలతో పాటు మండల స్థాయి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే విధంగా అన్ని సిద్ధం చేశారు. ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ మంది యువ నేతలు సిద్ధమవుతున్నారు. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీ టీసీలుగా పనిచేసిన వారితో పాటు కొత్తతరం నేతలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీ క్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకం గా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై దృష్టి పెట్టి పనులను చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఆయా పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసిన నేతలతో పాటు పార్టీ గ్రామ, మండల శాఖ, జిల్లా శాఖలో పనిచేసిన కీలక యువ నేతలు ఈ పోటీ కోసం ఏ ర్పట్లను చేసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాల్లో పోటీకి [redacted]

అవకాశం ఉండటంతో విద్యావంతులు, చేసుకునే యువత మొగ్గు చూపుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ముందస్తుగానే పోటీ కోసం యువ నాయకులు త మ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ పదవులకు ఎంపీక అయితే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండటంతో ఎంతయినా ఖర్చు చే సేందుకు సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాల నునిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉంటూ సామాజిక స మీకరణాలకు అనుగుణంగా వారి మద్దతు ను కూడగట్టే ప్రయ త్నాలు చేస్తున్నారు. గ్రా మాల్లో కొంతమేర ఖర్చుపెడుతూ పోటీకి స న్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో జరిగే పెళ్లిళ నుంచి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించ కుంటే సతీమణులతో పాటు కుటుంబంలోని ఎవరినైనా పోటీలో ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పిటిసీ పదవులపై దృష్టి ప్రయత్నాలు చేస్తున్నారు. పోటికోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నుంచే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఎక్కువ మంది సి ద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఈ ఎన్నిక లపై తీసుకునే నిర్ణయం ఆధారంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నా రు. కొంత మంది యువ నేతలు ఈ పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా పోటీకి సన్నద్ధమవు తున్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ కీలకం కావడం వల్ల పనులు చేసే అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు. పదవిలో ఉంటే అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మొ త్తంగా జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు ఎప్పు డు నిర్వహించిన సీనియర్ నేతలకు మాత్రం యువత నుంచి ఈ దఫా పోటీ తప్పే పరిస్థితి లేదు.

## కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ లో కెసిఆర్ కుటుంబం హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయం

### యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్

**మహబూబాబాద్, తెలంగాణ దిశ :** గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుం బం అవినీతి అక్రమాలకు పాల్పడిందని వాటిపై విచారణ జరుగుతుందనీ త్వరలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు జైలుకు వెళ్లడం ఖాయమని యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్ జోస్యం చెప్పారు. ఆస్తుల పంపకంలో సమన్వయం చేయాలని అడిగినందుకే కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసి బయటకు పంపించారు. ఈ కుట్రకు నడుం బిగించింది ఎవరో ప్రజలకు తెలుసని కవిత విమర్శించారు. ముందు తన ఇంటిని చక్కదిద్దుకోవాలి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు తరువాత కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాలన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హక్కు వారికి లేదన్నారు. కమిషన్ల స్కాముల కోసమే కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి కంటే దోపిడీకే పెద్ద పీట వేశారని విమర్శించారు. కులగనన ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేపట్టిన పోరాట ఫలితమే ఈరోజు బీసీ కులగణన ఎస్సీ వర్గీకరణ కు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చారు. ఒకప్పుడు 60 ఎకరాలు ఉన్న కెసిఆర్ కు ఇప్పుడు 600 ఎకరాల ఫామ్ హౌస్ ఎలా వచ్చింధో, ఇది ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలు తెలుసుకోవాలి, దుబాయ్, లండన్, సింగపూర్, అమెరికా లో కెసిఆర్ కుటుంబ సభ్యులకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు అనిల్ ప్రశ్నించారు.



# అసలు చేపలను తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

## వారంలో ఎంత మోతాదులో తినాలి..?

మాంసాహారం తినేవారు చాలా మందికి చేపలు అంటే ఇష్టమే. చేపలను తినేవారు సీఫుడ్ ప్రియులు ప్రత్యేకంగా ఉంటారు. చేపలతో ఎలాంటి వంటకాలు చేసినా సరే లాగించేస్తారు. అయితే ఆరోగ్యకరమైన మాంసాహారం ఏది.. అని అడిగితే అందులో చేపలు కచ్చితంగా ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ చేపలను తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సైతం చెబుతుంటారు. అయితే చేపలను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి, వారంలో చేపలను ఎన్ని సార్లు తినవచ్చు. ఎంత మోతాదులో తినాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది నాన్ వెజ్ ప్రియులు తింటున్న ఆహారాల్లో చేపలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లతోపాటు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక చేపలను తరచూ తింటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

గుండె, మెదడు ఆరోగ్యానికి..: చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా సముద్రపు లేదా మంచినీటి చేపల్లో ఇవి ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించేందుకు సహాయం చేస్తాయి. రక్తంలో అధికంగా ఉండే ట్రై గ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చేపల్లో ఉండే డీహెచ్ఏ మెదడు, కంటి రెటీనా కణాలను రక్షిస్తుంది. మెదడు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీని వల్ల వయస్సు మీద పడుతున్నప్పటికీ మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

విటమిన్ డి కోసం..: చేపల్లో హై క్వాలిటీ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 ముఖ్యమైన అమైనో యాసిడ్లు చేపల ద్వారా మనకు లభిస్తాయి. ఇవి కండరాల మరమ్మత్తుకు సహాయప డతాయి. కణజాలం వృద్ధి చెందేలా చేస్తాయి.

శరీరంలో పలు జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఎంతో మేలు జరుగుతుంది. చేపలను తినడం వల్ల విటమిన్ డి మనకు సహజసిద్ధంగా లభిస్తుంది.

సాధారణంగా మనకు విటమిన్ డి సూర్యరశ్మి ద్వారా లభిస్తుంది. కానీ విటమిన్ డి లోపం ఉన్నవారు చేపలను తింటుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ఎంత తినాలి..?: చేపలను తింటే విటమిన్ బి12 కూడా సహజసిద్ధ గా లభిస్తుంది. చాలా మందికి విటమిన్ బి12 లోపం ఉంటుంది. అలాంటి వారు చేపలను తింటుంటే మేలు జరుగుతుంది.

విటమిన్ బి12 వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెడ, భుజాల నొప్పులు, కండరాల నొప్పులు తగ్గిపోతా యి. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

చేపల్లో అయోడిన్ అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. చేపలను తినడం వల్ల సెలీనియం అధికంగా లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చేపల్లో ఉండే డీహెచ్ఏ కంటి ఆరోగ్యానికి సహాయం చేస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది.

చేపలు ఆరోగ్యకరమే అయినప్పటికీ మోతాదులోనే తినాలి. వారంలో కనీసం 100 నుంచి 200 గ్రాముల మేర చేపలను తినవచ్చని అమెరికా ఎఫ్‌డీఏ సూచిస్తోంది. ఇలా చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.



# పూల వర్షం కురవాలంటే..

పెరటి తోటల్లో ఆకు కూరలు, కూరగాయలతోపాటు ఎక్కువగా కనిపించేవి పూల మొక్కలే! అందులోనూ గులాబీలను చాలామంది ఇష్టంగా పెంచుకుంటారు. ఇవి ఇంటికి కొత్త అందాన్ని ఇవ్వడంతోపాటు ఆడవాళ్లకూ అనేక రకాలుగా ఉపయోగపడతాయి. అయితే, సరైన నిర్వహణ లేకపోతే.. ఆకులే తప్ప గులాబీలు కనిపించవు. అలా కాకుండా, చెట్టు మొత్తం విరగబూయాలంటే.. కొన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. మొక్క అడుగుభాగంలోని కొమ్మలను క్రమపద్ధతిలో ఉంచితే.. గులాబీలు విరివిగా పూస్తాయి. నాటిన వెంటనే పూల కోసం చూడకుండా.. పక్క కొమ్మలు ఎక్కువ వచ్చేలా అనువైన పరిస్థితులు కల్పించాలి. గులాబీల్లో కొమ్మ వంచడం అనేది అతి ముఖ్యమైనది. దీని వల్ల కింది భాగంలోని శాఖీయ మొగ్గకు పోషకాలు ఎక్కువగా అంది.. పొడవైన కాడలతో పూలు వస్తాయి. మూడు నెలల వయసున్న మొక్కల్లో బెండింగ్ చేయడం వల్ల వాటి ఉత్పాదక శక్తి పెరుగుతుంది కత్తిరింపులతో కాండం, కాడ అడుగు భాగం దృఢంగా మారుతుంది. మొక్క ఎత్తుగా పెరుగుతుంది. ఇందుకోసం బలహీనంగా ఉన్న కాడలను గుర్తించి.. వాటిని కత్తిరించేయాలి. దీనివల్ల కాండం మరింత దృఢంగా తయారవుతుంది. పువ్వులను కోసేటప్పుడు.. ఒకటి/ రెండు ఆకులు మాత్రమే ఉంచి, మిగతా కాడ భాగం పువ్వుసహా కత్తిరించాలి. దీనివల్ల కాడ మీద నిద్రాణ స్థితిలో ఉన్న మొగ్గలు కొత్త కొమ్మలుగా ఏర్పడి పూల దిగుబడి పెరుగుతుంది.

# అయినా.. పాలు పట్టొచ్చు!

బిడ్డకు తల్లిపాలను మించిన పౌష్టికాహారం లేదన్న సంగతి తెలిసిందే. అయితే, మారుతున్న జీవనశైలితో చాలామంది చిన్నవయసులోనే 'డయాబెటిక్' బారిన పడుతున్నారు. ఇలాంటి షుగర్ బాధితులు.. పిల్లలకు పాలు పట్టొచ్చా? అని చాలామంది అనుమాన పడుతుంటారు. ఈ విషయంలో.. వైద్య నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. టైప్-1, టైప్-2, ప్రెగ్నెన్సీ డయాబెటిక్ బాధితులు పిల్లలకు పాలు ఇవ్వొచ్చని 'అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్' స్పష్టం చేస్తున్నది. దీనివల్ల బిడ్డతోపాటు తల్లికీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నది. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల%ా% డయాబెటిక్ తల్లుల శరీరంలో ఉత్పత్తయ్యే ఇన్సులిన్ బాగా పనిచేస్తుందట. రక్తంలో గ్లూకోజ్ స్థాయులు కూడా నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. ఇక ప్రెగ్నెన్సీ డయాబెటిక్ (గర్భధారణ సమయంలోనే వచ్చే మధుమేహం) ఉన్న మహిళలు.. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తరువాతి దశలో టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం 15-30% తగ్గుతుందని అంటున్నారు. టైప్-1 డయాబెటిస్ ఉన్న మహిళలు పాలు పట్టడం వల్ల.. ఇన్సులిన్ అవసరాలు 25-50% తగ్గుతాయట. ఎందుకంటే, వారిలో పాల ఉత్పత్తి కోసం రక్తంలోని గ్లూకోజ్ అవసరం పడుతుంది. అదేవిధంగా, టైప్-2 డయాబెటిస్ ఉన్న తల్లుల్లోనూ బ్రెస్ట్ ఫీడింగ్ ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయులు నియంత్రణలో ఉంటాయని అంటున్నారు. అదే సమయంలో.. డయాబెటిస్ నియంత్రణ కోసం జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే.. ప్రసవానంతరం చాలామందిలో ఒత్తిడి అధికం అవుతుంది. పాలు ఇస్తున్నప్పుడు రోజువారీ కేలరీల అవసరం పెరుగుతుంది. కాబట్టి, అందుకు తగ్గట్టుగా, తల్లిగా కొత్త జీవితానికి సరిపోయేలాఆరోగ్యకరమైన అలవా



ట్లను ప్లాన్ చేసుకోవాలని చెబుతున్నారు. భోజనంలో లీన్ ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. అధిక ఫైబర్ ఉండే తృణధాన్యాలు, చిక్కు ళ్లు, కూరగాయలు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ భోజనం దాటవేయవద్దు. ఎందుకంటే ఇది ఇన్సులిన్ స్థాయులను ప్రభావితం చేస్తుంది. దీన్ని నివారించడానికి స్నాక్స్‌లో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండేందుకు.. రోజూ 3-4 లీటర్ల నీళ్లుతాగాలి. ఈ అలవాటు పాల ఉత్పత్తితోపాటు రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు సహాయపడుతుంది. వైద్యుల సలహా మేరకు తేలికపాటి వ్యాయామాలు చేయాలి. దీనివల్ల మానసిక స్థితి కూడా మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. నిద్రలేమి కూడా ఒత్తిడితోపాటు రక్తంలో గ్లూకోజ్ స్థాయులను పెంచుతుంది. కాబట్టి, కంటి నిండా నిద్రపోవాలి.

# అరటి పువ్వుతో ఆరోగ్యం!

భారతీయులు ఇష్టంగా తినే పండ్లలో అరటి ముందుంటుంది. రుచితోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, పండు మాత్రమే కాకుండా.. అరటి పువ్వు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధికంగా లభించే ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం, పొటాషియం, భాస్వరం.. అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని అంటున్నారు. మహిళల ఆరోగ్య సమస్యలను నియంత్రించడంలో అరటి పువ్వు అద్భుతంగా పనిచేస్తుంది. రుతు చక్రాన్ని నిర్వహించడంతోపాటు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సాయపడుతుంది. పునరుత్పత్తి ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. అరటిపండులో ఐరన్ అధికంగా లభిస్తుంది. రక్తహీనతను నివారించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది. రక్తహీనతతో బాధపడేవారు.. అరటి పువ్వును క్రమంతప్పకుండా తినాలి. ఒత్తిడిని నివారించడంలోనూ అరటి పువ్వు అద్భుతమే చేస్తుంది. ఇందులో మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు, యాంటి డిప్రెసెంట్ అంశాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సాయమందిస్తాయి. మానసిక స్థితిని మెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తాయి. అరటి పువ్వును ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. టైప్-2 డయాబెటిస్ రోగులకు.. ఈ పువ్వు దివ్యౌషధమే. అరటి పువ్వును క్రమంతప్పకుండా తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి. అరటి పువ్వుల్లోని యాంటి ఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌ను నియంత్రిస్తాయి.



అంతేకాకుండా, ఇందులో లభించే విటమిన్ సి.. తెల్లరక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలంగా మార్చి.. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. అరటి పువ్వులో లభించే పొటాషియం.. శరీరంలో సోడియం స్థాయులను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

గుండెపై ఒత్తిడిని నివారించడంతోపాటు అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు.. అరటి పువ్వును ఆహారంలో భాగం చేసుకోవాలి. తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల.. ఆకలిని నియంత్రణలో ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అరటి పువ్వు ముందుంటుంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లాంటి సమస్యలు వేధిస్తుంటే.. అరటి పువ్వును క్రమంతప్పకుండా తీసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది.

## స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన ధీరుడు

# దాదాభాయ్ నౌరోజీ...



భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తిన ధీరుడు, స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు దాదాభాయ్ నౌరోజీ. దాదాభాయ్ నౌరోజీ మంచి విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకుడు. ఇతను 1892 నుండి 1895 వరకు పార్లమెంట్ సభ్యుడిగా హౌయునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో కొనసా గాడు. ఇతను అలాంటి గౌరవం పొందిన మొదటి ఆసియా వ్యక్తి. ఈయన ను గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా అని అంటారు. నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్‌హౌవ్యవస్థాపకులలో ఒకడు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించాడు. 1886 నుండి 1887 వరకు, 1893 నుండి 1894 వరకు మరియు 1906 నుండి 1907 వరకు మూడు సందర్భాలలో దాని అధ్యక్షుడిగా పనిచేశాడు. ఇతను రాసిన పుస్తకం పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ కు తరలిస్తున్న నిధుల గురించి మాట్లాడిన మొదటి పుస్తకం. భారతదేశంలో తొలితరం పారిశ్రామికవేత్తయైన జె.ఆర్.డి.టాటా లాంటి వారికి ఆయన మార్గదర్శి. నౌరోజీ 1825 సెప్టెంబరున, అప్పటి బొంబాయి రాష్ట్రంలోని నవసార (ప్రస్తుతం గుజరాత్) అనే ప్రాంతంలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మతపురోహితుడు. ఎల్ఫిన్ స్టోన్ పాఠశాలలో చదివాడు. హౌబరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల విద్యనభ్య సించాడు. ఆయన 11 సంవత్సరాల వయసులో గుల్బాయిని వివాహం చేసుకున్నారు. తర్వాత తాను చదివిన కళాశాలలోనేహౌగణిత శాస్త్రం, తత్వశాస్త్రంహౌబోధించే ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.

విద్యారంగంలో కొనసాగుతూనే వాణిజ్యంలోకి కూడా అడుగుపెట్టాడు. వ్యాపార నిమిత్తం 1855 లో ఇంగ్లండు వెళ్ళిన నౌరోజీ భారతదేశపు స్థితిగతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పాడు. అక్కడ కొంతమంది భాగస్వాములతో కలిసి కామా అండ్ కంపెనీ అనే సంస్థను ప్రారం భించాడు. ఆ కాలంలో బ్రిటన్ లో తొలి భారతీయ కంపెనీ అదే. ఆ కంపెనీ మద్యం, నల్లమందు వ్యాపారం చేస్తుండటంతో కొద్దికాలానికి అందులోనుంచి బయటకు వచ్చాడు. 1859 లో తానే స్వంతంగా దాదాభాయి నౌరోజీ కాటన్ ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే లండన్ యూనివర్శిటీ కళాశాలలో గుజరాతీ ఆచార్యుడిగా నియమితుడయ్యాడు. భారతదేశపు రాజకీయాలు, సంస్కృతి, సాహిత్యం మొదలైన విషయాలు చర్చించేందుకు లండన్ ఇండియన్ సొసైటీని ప్రారంభించాడు. భారతీయులు పడుతున్న కష్టాలు గురించి తెలుసుకునేందుకు ఈస్టిండియా అసోసియేషన్ ఏర్పాటు చేశాడు. ఈ సంఘాల ద్వారా భారతీయులు పడుతున్న కష్టాలను గురించి ఆంగ్లేయులపై ఒత్తిడి తేవాలని అతని ఆలోచన. వివిధ సంఘాలను ఏకం చేసి 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ని ప్రారంభించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దానికి మూడు సార్లు అధ్యక్షుడిగా పనిచేశాడు. ఒక కుటుంబంలో సమస్య వస్తే పిల్లలు తండ్రి వైపు ఎలా చూస్తారో, భారతదేశానికి సమస్య వస్తే అతని వైపు చూస్తుందని గాంధీహౌనౌరోజీని ప్రశంసించాడు. 1892 లో నౌరోజీ లండన్ వెళ్ళి అక్కడి లిబరల్ పార్టీ తరఫున పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. అలా ఎన్నికైన తొలి భారతీయుడు. పార్లమెంటులో భారతీయుల స్థితిగతులను గురించి వివరిస్తూ, అక్కడి వారికి స్వయంప్రతిపత్తి కలిగించాలని తన గళం వినిపించాడు.

# అమ్మాయి చదువుకు రామన్ మెగసెసే!





**ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం అన్నదానితో సంబంధం లేకుండా మనల్ని ఉన్నత స్థితిలో నిలిపే ఒకే ఒక్క సోపానం విద్య. అది ఉంటే చాలు మనలో ఎక్కడలేని ఆత్మవిశ్వాసం వస్తుంది, బతుకు మీద భరోసా లభిస్తుంది. ముఖ్యంగా తీవ్ర లింగవివక్షకు గురవుతున్న ఆడపిల్లల జీవితాల్లో ఇది ఎనలేని మార్పును తెస్తుంది. ఈ విషయాన్ని మనసారా నమ్మిన మనిషి దిల్లీకి చెందిన సఫీనా హుస్సేన్. 'ఎడ్యుకేట్ గర్ల్స్ ఎన్‌జీవో'ను స్థాపించి దాని ద్వారా భారత్‌లోని 20 లక్షల మందికిపైగా ఆడపిల్లలకు విద్యాసేవ చేశారు. అందుకుగాను ప్రఖ్యాత రామన్‌మెగసెసే పురస్కారం లభించిందా సంస్థకు. ఈ సందర్భంలో ఎన్‌జీవోతో పాటు, దాని వెనకున్న వ్యక్తుల గురించి కొన్ని విలువైన విశేషాలు..**

ఒక దీపం మరో దీపాన్ని వెలిగించగలదన్న మాట ఎంత నిజమో, ఒక విద్యావంతుడు మరో విద్యావంతుడ్ని తీర్చిదిద్దగలడన్న మాటా అంతే సత్యం. అందుకే తాను శ్రమించి సంపాదించుకున్న చదువును పది మందికీ చేరువ చేసేందుకు పోరాటం చేయాలని నిశ్చయించుకుంది సఫీనా హుస్సేన్. దిల్లీలోని ఒక ఇరుకింట్లో నివసించేదామె కుటుంబం. ప్లస్‌టూ చదువు అయిపోయాక పెండ్లి చేద్దాం అని అను కున్నారు ఇంట్లో వాళ్లు. మూడు సంవత్సరాల పాటు ఆమె చదువుకు దూరం అయింది కూడా. కానీ, అదే సమయంలో బంధువు ఒకామె తనను చేరదీసింది. చదువు మీద ఎంతో మక్కువ ఉన్న సఫీనా ఆమె దన్నుతో ఏకంగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చోటు దక్కించుకుంది. ప్రఖ్యాత విద్యాసంస్థ నుంచి పట్టా పుచ్చుకోవడంతో కార్పొరేట్ ఉద్యోగాలు వరుస కట్టాయి. కానీ, ఆమె మనసు అక్కడ స్థిమితంగా లేదు. భారత్‌కి తిరిగి వచ్చి తనలాంటి ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న ఆడపిల్లల చదువుకు అండగా ఉండాలని 2007లో ఎడ్యుకేట్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పింది.

లక్షల మందికి బాసట: ఆడపిల్లల చదువును ప్రోత్సహించేలా స్వచ్ఛంద సంస్థ స్థాపించాలనుకున్నప్పుడు దేశంలోని ఏయే రాష్ట్రాల్లో అత్యధికంగా బడి మానేస్తున్న పిల్లలు ఉన్నారన్న సర్వే చేశారు సఫీనా. దాని ఆధారంగా రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో తన అవసరం ఎక్కువగా ఉందని గ్రహించి అక్కడి గ్రామాల్లో పనిచేయడం ప్రారంభించారు. ప్రస్తుతం రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లోని 30,000 గ్రామాల్లో ఈ సంస్థ సేవలందిస్తున్నది. ప్రతి ఊరు లేదా ప్రాంతంలో 'టీమ్ బాలిక' పేరుతో వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేస్తారు. వాళ్లు ప్రభుత్వం, ఇతర స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తూ ప్రతి ఇంటిలోనూ బడి ఈడు పిల్లల్ని గుర్తించి వాళ్ల ఇండ్లకు వెళ్లి మాట్లాడతారు. కుటుంబ సభ్యుల్లో స్ఫూర్తి నింపి సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం చేసి తిరిగి బడిలో చేరేలా కృషి చేస్తారు. సంస్థకు ఇలాంటి 23 వేల టీమ్‌లు ఉన్నాయి. ఇప్పటి దాకా 20లక్షల మందికి పైగా ఆడ పిల్లలు వీళ్ల ద్వారా బడిబాట పట్టారు.

మధ్యలో చదువు ఆపేసిన పెద్ద వాళ్లతోనూ పది పరీక్షలు రాయించి, వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించి, చిన్న స్థాయి ఉద్యోగాలు వచ్చేలానూ చూ స్తారు. ఇలా దాదాపు 24 లక్షల మందికి సాయం చేసింది ఎడ్యుకేట్ గర్ల్స్. 'చదువు ఎంతో మంది ఆడపిల్లల జీవితాల్లో అత్యుత్తమ మార్పుల్ని తెచ్చిందనీ, ఇలా తమ ద్వారా తిరిగి పుస్తకం పట్టుకునే వారి సంఖ్య కోటి దాటాలన్నదే లక్ష్యమనీ, తమ కృషికి మెగసెసే పురస్కారం లభించడం చెప్పలేనంత ఆనందాన్నిచ్చిందనీ' అంటున్నారు సఫీనా. ఆసియా నోబెల్‌గా పిలిచే రామన్ మెగసెసే అవార్డును అందుకోవడం అంటే మాటలేం కాదు కదా మరి!

# ఆఫ్ఘన్‌లో ప్రకృతి ఆగ్రహం..



ఆఫ్ఘనిస్తాన్ గత వైభవానికి, ప్రస్తుత విషాదానికి ఒక నిలువుటద్దం. ఒకప్పుడు గొప్ప నాగరికతలు వర్ధిల్లిన ఈ భూమి, గడచిన నాలుగు దశాబ్దాలుగా నిరంతర యుద్ధాలు, అంతర్గత కలహాలు, మానవతా సంక్షోభాల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఈ మానవ నిర్మిత విలయానికి ప్రకృతి ఆగ్రహం తోడైనప్పుడు, అది ఒక భయంకరమైన విషాదానికి దారితీస్తుంది. రెండు రోజుల క్రితం ఆఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భూకంపం అలాంటిదే. రిక్టర్ స్కేల్‌పై కేవలం 6.0 తీవ్రత ఉన్నప్పటికీ, ఈ భూకంపం 800 మందికి పైగా అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం కాదు. మానవ వైఫల్యం, రాజకీయ నిర్లక్ష్యం, అంతర్జాతీయ సమాజ నిశ్శబ్ద వైఖరి కలగలిసి సృష్టించిన ఒక భయంకర విషాదం.

కారణాలు: భూకంపాలు అన్ని దేశాల్లోనూ సంభవిస్తాయి. కానీ అవి కలిగించే విధ్వంసం ఆ యా దేశాల భౌగోళిక, మానవ నిర్మిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఆఫ్ఘనిస్తాన్ భూకంపాలకు నిలయంగా ఉండటానికి ప్రధాన కారణం దాని అసాధారణ భౌగోళిక స్థానం. ఈ దేశం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక టెక్టోనిక్ ప్రాంతాలలో ఒకటైన భారత యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఉంది. ఈ ప్లేట్లు నిరంతరం ఒకదానితో ఒకటి రాపిడికి గురవుతూ, భూమి లోపల తీవ్రమైన ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. ఈ ఒత్తిడి ఒక్కసారిగా విడుదలైనప్పుడు, భూకంపాలు సంభవిస్తాయి. ఇది ఒక శాశ్వత భౌగోళిక సత్యం. అయితే, ఇప్పుడు సంభవించిన భూకంప ప్రత్యేకత దాని తీవ్రత కాదు. ఇది భూమి ఉపరితలం నుంచి కేవలం 8-10 కిలోమీటర్ల లోతులో సంభవించడం వల్ల, దాని శక్తి అత్యంత తీవ్రంగా ఉపరితలంపై వ్యాపించింది. లోతైన భూకంపం అయితే, దాని శక్తి భూమి లోపల కొన్ని వందల కిలోమీటర్ల వరకు విస్తరించి, ఉపరితలంపై తీవ్రత తగ్గుతుంది. కానీ ఇప్పుడు సంభవించిన భూకంప ఫోకస్ తక్కువ లోతులో ఉండటం వల్ల విధ్వంసం అనూహ్యంగా పెరిగింది. ఇది కేవలం ప్రకృతి ఆగ్రహం మాత్రమే కాదు, మానవత్వపు నిస్సహాయతను కూడా వెల్లడి చేసింది.

విషాదాన్ని పెంచిన మానవ వైఫల్యం: భూకంపం ప్రకృతి వైపరీత్యం కావచ్చు, కానీ ప్రాణ నష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మానవ వైఫల్యం. భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కూడా ఒకప్పుడు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. కానీ ఆ దేశాలు గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, కఠినమైన భవన నిర్మాణ నియమావళిని అమలు చేశాయి. సాధారణ గృహాలను కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మిస్తారు. కానీ ఆఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు సాధారణంగా మట్టి, మట్టి ఇటుకలతో కడతారు. ఒక చిన్న ప్రకంపనం చాలు, మొత్తం గోడలు కూలిపోయి నిద్రలో ఉన్న ప్రజలను సమాధి చేస్తాయి. ఈ బలహీనమైన నిర్మాణాలకు తోడు, పటిష్టమైన విపత్తు నిర్వహణ వ్యవస్థ లేకపోవడం%ఔ%సహాయక చర్యలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత, తీవ్రమైన ఆర్థిక క్షీణత దేశాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. 2021లో తాలిబన్లు అధికారాన్ని చేపట్టిన తర్వాత అంతర్జాతీయ సమాజంతో సంబంధాలు తెగిపోయాయి. ఫలితంగా, అత్యవసర సహాయం ఆలస్యంగా చేరుకుంది.

అలాగే, కొండ ప్రాంతా లు, దుర్గమమైన రహదారులు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవడానికి అడ్డంకులుగా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి అత్యంత కీలకమైన మొదటి కొన్ని గంటలు వృథా అయ్యాయి,ఫలితంగా ప్రాణనష్టం ఊహించనంతగా పెరిగింది.

చరిత్ర నుండి ఏం నేర్చుకున్నాం?: ఈ భూకంపాలు ఆఫ్ఘనిస్తాన్‌కు కొత్త కాదు. ఈ దేశ చరిత్రలో అనేక విధ్వంసకర భూకంపాలు సంభవించాయి. ఉదాహరణకు 1998 తఖర్ భూకంపం, 2015 హిందూ కుష్ భూకంపం, 2022 పక్టికా భూకంపం, 2023 హెరాత్ భూకంపంకూడా భారీ ప్రాణ నష్టాన్నిమిగిల్చాయి.ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు సహజ విపత్తు అనేది కేవలం ఒక అత్యవసర పరిస్థితి కాదని, అది వారి జీవితంలో ఒక నిరంతర భాగమని ఈ భూకంపాలు స్పష్టం చేశాయి. ప్రతీసారీ విషాదం సంభవించినప్పుడు ప్రపంచ దేశాలు సహాయం కోసం ముందుకు వచ్చాయి. కానీ భవిష్యత్తు కోసం శాశ్వత పరిష్కారాలను అందించడంలో విఫలమయ్యాయి. ఈ విషాదం నుండి మనంఏం నేర్చుకున్నాం? కేవలంవిపత్తుజరిగినప్పుడు స్పందిం చడం కాదు, అది జరగకుండా నివారించడమే అసలైన పరిష్కారం.

ముందు చూపుతో అడుగులు.. ప్రపంచం సహకరించాల్సిన సమయం: ఆఫ్ఘనిస్తాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే, కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. ఇది కేవలం ఆహారం, వస్త్రాలు, వైద్య సామాగ్రికి పరిమితం కాకుండా, దేశ మౌలిక సదుపాయాలను తిరిగి నిర్మించడానికి విపత్తు నిర్వహణ సామర్థ్యాలను మెరుగు పరచడానికి ఉపయోగపడాలి. భూకంపాలను తట్టుకునేలా బలమైన నిర్మాణాలను ప్రోత్సహించాలి. స్థానిక సాంకేతికతలతో, తక్కువ ఖర్చుతో కూడిన ఇళ్లను నిర్మించడానికి వారికి సహాయం చేయాలి. అంతర్జాతీయ నిపుణులు ఆఫ్ఘనిస్తాన్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ మార్పు సాధ్యమవుతుంది. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయడం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించాలి.

రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆఫ్ఘనిస్తాన్‌కు సహాయం అందించాలి. తాలిబాన్ ప్రభుత్వం కూడా ప్రపంచ దేశాలతో తిరిగి సంబంధాలను ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. 2025 భూకంపం కేవలం ఆఫ్ఘనిస్తాన్‌కు

మాత్రమే ఒక విషాదం కాదు. ఇది ప్రపంచ మానవత్వా నికి ఒక పరీక్ష. ఈ విషాదం నుండి మనం పాఠాలు నేర్చుకొని, భవిష్యత్తులో వచ్చే భూకంపాలను తట్టుకునేలా ఆఫ్ఘనిస్తాన్‌కు బలం చేకూర్చాలి. లేనిపక్షంలో.. భౌగోళిక శక్తులు, మానవ దుర్బలత్వం కలిసి ఇలాంటి అనేక విషాదాలను సృష్టిస్తూనే ఉంటాయి.



## పిల్లల ఆరోగ్యంపై ఇలా శ్రద్ధ పెట్టండి

వాతావరణం మారిన వెంటనే పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురౌతుంటారు. వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, ఇన్ఫెక్షన్, ఇతర ఇన్ఫెక్షన్లతో బాధపడటం మొదలౌతుంది. పిల్లలలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండటం వల్లే ఇది జరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ, జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సరైన ఆహారం, నిద్ర, వ్యాయామం, క్రీడల పట్ల అవగాహన కల్పించాలి. ఉదయం వేళ తేలికపాటి వ్యాయామం చేయడాన్ని పిల్లలకు అలవర్చాలి. దీని వల్ల శరీరానికి బలం చేకూరుతుంది. వ్యాధులతో పోరాడడంలో సహాయపడుతుంది. చిన్న పిల్లలకు నిద్ర చాలా ముఖ్యం. ముఖ్యంగా 12 ఏళ్లలోపు పిల్లలు కనీసం 9 గంటలు నిద్రపోవాలి. నిద్ర పిల్లల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యం. పిల్లల ఆహారంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైబర్ తగిన మోతాదులో అందాలి. పండ్లు, కూరగాయలు, పాలు, పప్పులు, గుడ్లు వంటి పౌష్టికాహారం ద్వారా పిల్లల రోగనిరోధక శక్తి బలపడు తుంది.పిల్లలకు ఎల్లప్పుడూ చేతులు కడుక్కోవడం అలవాటు చేయాలి. ఆహారం తినే ముందు తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని నేర్పించాలి. వర్షాకాలంలో పిల్లలు స్నానం చేయడానికి వెనకాడతారు. కానీ చలిగా ఉన్నా పిల్లలకు ప్రతిరోజూ గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. శుభ్రమైన బట్టలు ధరించేలా చూడాలి.

## బసవ ప్రసాద్ కు ఈఈగా ప్రమోషన్

**జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ వన్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ ఇంజినీర్ డీఈగా విధులు నిర్వర్తిస్తున్న బసవ ప్రసాద్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రమోషన్ లభించింది. ఆయన నిష్టావంతమైన సేవలు, అక్షరాస్యతపూర్వక పనితనం మరియు జిల్లా జలవనరుల అభివృద్ధికి చేసిన కృషి ఈ ప్రమోషన్ వెనుక ముఖ్య కారణాలు.బసవ ప్రసాద్ పలు ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటులో, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగంలో మరియు వార్షిక లక్ష్యాలను విజయవంతంగా పూర్తిచేసేందుకు కీలక పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ సమర్థత మెరుగుపడింది, జిల్లా వ్యవసాయ రంగ అభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందుతోంది.ఈ ప్రమోషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గర్వకారణం కావటమే కాదు, ఇతర అధికారులకు కూడా ప్రేరణగా నిలుస్తుంది. కృషి, పట్టుదల అంకితభావం, విధులలో విధేయతతో అధికారుల మన్ననలు పొందుతూ, అభివృద్ధికి మంచి ఉదాహరణగా నిలబడిన విషయంలో జిల్లా యంత్రాంగం సైతం అభినందనలు వ్యక్తం చేస్తోంది. భవిష్యత్తులో కూడా బసవ ప్రసాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో మరింత స్ఫూర్తిదాయక పాత్రను నిర్వహించుతారని విశ్వాసం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆ శాఖకు చెందిన వారు ఇతర శాఖలకు చెందిన వారు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. భూపాలపల్లి ఇరిగేషన్ డివిజన్-1 డిఈగా విధులు నిర్వహిస్తూ ఇంఛార్జి ఈఈగా కొనసాగుతున్న బసవ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన బసవ ప్రసాద్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ఐడిఓసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బసవ ప్రసాద్ కు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తు కార్యక్రమాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# వరంగల్ లో గార్మెంట్స్ ప్రొడక్షన్ షురూ

**వరంగల్, తెలంగాణ దిశ :** వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ తన ఉత్పత్తి ప్రారంభించింది. రోజుకు 1.1 మిలియన్ పిల్లల దుస్తులు తయారు చేయగల సామర్థ్యం దీని సొంతం. త్వరలోనే పూర్తి స్థాయి ఉత్పత్తికి చేరుకుంటామని కంపెనీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ కొత్త మార్కెట్లపై దృష్టి సారించి, రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని భావిస్తోంది. అలానే తెలంగాణలో మరో చోట కిటెక్స్ రెండో ప్లాంట్ ఏర్పాటుకు రెడీగా ఉంది. వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్‌లో పార్క్‌లో ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కిటెక్స్ గార్మెంట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. కిటెక్స్ అప్పారెల్ పార్క్స్ అనే అనుబంధ సంస్థ ఈ యూనిట్‌ను నిర్వహిస్తోంది. తెలంగాణలో రెండు పెద్ద ప్రాజెక్టులను కిటెక్స్ ప్రతిపాదించింది. వీటిల్లో ఇది ఒకటి. ఇక వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ యూనిట్ రోజుకు 1.1 మిలియన్ రెడీమేడ్ పిల్లల దుస్తులను ఉత్పత్తి చేయగలదు. ఈ యూనిట్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను దాదాపుగా ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ తెలిపారు.అలానే రానున్న రెండు మూడు నెలల్లోనే పూర్తిస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటామని జాకబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త మార్కెట్లపై దృష్టి పెట్టడానికి కిటెక్స్ నయా వ్యూహం రూపొందిస్తోంది. భారతదేశంలో రిటైల్ స్టోర్లను, ఫ్రాంచైజ్ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త యూనిట్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జాకబ్ తెలిపారు.గత సంవత్సరం వరకు కిటెక్స్ తన ఉత్పత్తులన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేసేది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయా దేశాల మీద సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. దీని వల్ల కిటెక్స్ కంపెనీ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతులు 92 శాతానికి పడిపోయాయని జాకబ్ తెలిపారు. కిటెక్స్ ఇప్పుడు యూరప్‌లోని వినియోగదారులను ఆకర్షిస్తోంది. యూకే, రష్యా వంటి దేశాలను కూడా కొత్త మార్కెట్లుగా పరిశీలిస్తున్నామని జాకబ్ చెప్పారు.కిటెక్స్ 2024-25 వార్షిక నివేదిక ప్రకారం కంపెనీ.. ప్రస్తుతం రోజుకు 4,32,000 దుస్తులు తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంది. అలానే కిటెక్స్ తెలంగాణలో రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ భూమి రిజిస్ట్రేషన్ కోసం కంపెనీ ఎదురు చూస్తోంది. ఈ ప్లాంట్ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో ఉంది. 2023 సెప్టెంబర్‌లో ఇక్కడ భూమి పూజ చేశారు. 250 ఎకరాల భూమికి డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. అయితే త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయిన జాకబ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలానే సీతారాంపూర్ ప్లాంట్ 2026, డిసెంబర్ నాటికి పూర్తవుతుందని.. ఇది రోజుకు 1.2 మిలియన్ దుస్తులు తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండబోతుందని ఆయన తెలిపారు. కిటెక్స్ తెలంగాణాలో రూ. 3,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇదివరకే ప్రకటించింది. అయితే, వార్షిక నివేదికలో ఈ మొత్తాన్ని రూ. 3,550 కోట్లకు పెంచారు.వరంగల్ జిల్లాలోని శాయంపేట హవేలీలో బీఆర్ఎస్ పాలన కాలంలో అనగా 2017లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దాదాపు రూ.1,350 కోట్లతో 1,150 ఎకరాల్లో ఈ పార్కు పనులు ప్రారంభం అయ్యాయి. అనంతరం సుమారు 22 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోగా.. వీటిల్లో చిన్న పిల్లల దుస్తుల తయారీకి సంబంధించిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ కూడా ఉంది. ఇది 1,200 కోట్ల రూపాయల వ్యయంతో 187 ఎకరాల్లో పిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఉత్పత్తిని కూడా ప్రారంభించింది.



## బాధ్యతలు స్వీకరించిన సెర్ప్ సీసీలు

కమాన్ పూర్ సర్ఫ్ లో పనిచేసే కమ్యూనిటీ కోఆర్డినేట ర్లు బాధ్యతలు స్వీకరించారు. తమ్మెడవేణి మల్లయ్య, చిలకలపల్లి బిక్షపతిలు బాధ్యతలు స్వీకరించారు. మల్లయ్య జూలపల్లి మండలం నుండి ఇక్కడికి బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన ఎల్లమ్మ ముత్తారంకు బదిలీపై వెళ్ళింది. చిలకలపల్లి బిక్షపతి అంతర్గాం నుండి కమాన్ పూర్ కు రాగ ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ పెద్ద పెల్లికు బదిలీపై వెళ్లారు. అలాగే నెలరోజుల క్రితం ఇక్కడ పనిచేసిన ఐకెపి ఎపిఎం శైలజ శాంతి పెద్ద పెల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో సిహెచ్ పద్మ బాధ్యతలు స్వీకరించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఐకెపి సీసీగా బదిలీపై వచ్చిన చేలకలపల్లి బిక్షపతి ని కమాన్ పూర్ హైస్కూల్ మిత్రులునాయిని గంగాధర్, జాబు సతీష్ కుమార్, కోలేటి శివ కుమార్, రేవెల్లి శంకర్, పిట్టల తిరుపతి, మెడగొని విజయ్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా కల్పించాలి



**నర్సంపేట, తెలంగాణ దిశ :** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు.కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మధ్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదిం చాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని,50 సంహోత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్యామ్ సుందర్ గౌడ్ నియామకం.....దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో టెక్స్‌టైల్స్



**అమెరికా సుంకాల దెబ్బతో స్తంభించిన వ్యాపారం**

**లక్షలాది మంది కార్మికుల ఉపాధికి పొంచి ఉన్న ప్రమాదం**

**రాబోయే సీజన్లో పత్తి రైతులపైనా తీవ్ర ప్రభావం!**

**గుంటూరు, తెలంగాణ దిశ :** అమెరికా సుంకాల భారంతో రాష్ట్రంలోని టెక్స్‌టైల్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. గత పది సంవత్సరాలుగా నష్టాల ఊబిలో చిక్కుకున్న దాదాపు 50 శాతం మిల్లులు మూతపడ్డాయి. విద్యుత్తు ఛార్జీల భారంతో ఈ నష్టాలు మరింత పెరిగాయి. దీంతో, తీవ్ర నష్టాలతో అల్లాడుతున్న టెక్స్‌టైల్ మిల్లులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు కోలుకోలేని దెబ్బతీశాయి. రాష్ట్రంలో 130 టెక్స్‌టైల్ మిల్లులు ఉండేవి. వాటిలో 60 మిల్లులు ఇప్పటికే మూతపడ్డాయి. ప్రస్తుతం నడుస్తున్న 70 మిల్లులూ నష్టాల బాటలోనే ఉన్నాయి. వస్త్ర రంగంలోని వివిధ ఉత్పత్తుల ఎగుమతికి అమెరికా విధించిన 50 శాతం సుంకాలు మిల్లులను, పత్తి వ్యాపారులను కోలుకోలేని దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో రాబోయే సీజన్లో రైతుల నుంచి పత్తి కొనుగోలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. దేశం మొత్తమ్మీద ఏటా మూడు లక్షల కోట్ల బేళ్ల పత్తి ఉత్పత్తి అవుతోంది. ఇందులో లక్ష బేళ్ల పత్తిని మాత్రమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిపిఐ) కొనుగోలు చేస్తోంది. మిగతా రెండు లక్షల బేళ్ల పత్తిని ప్రైవేటు వ్యాపారులే కొనుగోలు చేస్తున్నారు. ఈ దృష్ట్యా రాబోయే సీజన్లో రైతులకు కనీస మద్దతు ధర ఎంతవరకు లభిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. గత 15 రోజులుగా వస్త్ర రంగానికి చెందిన అన్ని రకాల ఎగుమతులూ ఆగిపోయాయి. దూది తయారీ నుంచి వస్త్రాల తయారీ వరకు కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మిల్లుల నుంచి దారం, వస్త్రాలు కొనేవారు కరువయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేస్తోన్న టెక్స్‌టైల్ మిల్లుల్లో దాదాపు మూడు లక్ష మంది కార్మికులు పనిచేస్తు న్నారు. ప్రస్తుతం వీరికి రోజువారి పనులు తగ్గిపోయాయి. పరోక్షంగా మరో రెండు లక్షల మంది కార్మికులు వివిధ స్థాయిల్లో పనిచేస్తుంటారు. వీరికీ ఉపాధి కరువైంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి: స్వామినేని కోటేశ్వరరావు, రాష్ట్ర టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

విద్యుత్ ఛార్జీల భారంతో మొదలైన సంక్షోభం అమెరికా అధ్యక్షులు ట్రంపుసుంకాల పెంపుతో ఎగుమతులునిలిచిపోయి టెక్స్‌టైల్స్ మిల్లులన్నీ మరింత ప్రమాదంలో పడ్డాయి. గత పదేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీ రాయితీలు ఇవ్వడం లేదు. గత ప్రభుత్వం విధించిన అదనపు విద్యుత్ సుంకాల వల్ల టెక్స్‌టైల్ పరిశ్రమలు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి. విద్యుత్ సబ్సిడీల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెయ్యి కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. విద్యుత్ టారిఫ్‌ను తగ్గించి మిల్లులను ఆదుకోవాలి. ఒక మిల్లును నడపడానికి ఏడాదికి రెండు కోట్ల రూపాయలు ఖర్చు అయితే, అందులో కోటి పది లక్షల రూపాయలు విద్యుత్తు బిల్లులకు సంబంధించినవే ఉంటున్నాయి. విద్యుత్ బిల్లులో యూనిట్‌కు రెండు రూపాయలు సబ్సిడీ ఇవ్వాలి. అమెరికా సుంకాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ఆ భారాన్ని భరించాలి. మిల్లులు మనుగడ సాగించేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

## పులస పడింది.. పంట పండింది..!



ఒక్క సారైనా పులస తినాలని అంటారు. అందుకోసం ఎంతైనా వెచ్చించొచ్చని చెబుతారు. కానీ పులస తినాలంటే అన్నీ సీజన్‌లో కుదరదు. ఒక్క వర్షాకాలంలో మాత్రమే సాధ్యమవుతుంది. భారీగా వర్షం కురిసి నదులు ఒకేచోట కలిసి నీళ్ల రంగు మారే సమయంలో పులస పుడుతుందని మత్స్యకారులు చెప్పే మాట. కాబట్టి ఈ సీజన్‌లోనే మాత్రమే పులస దొరుకుతుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రైనీ సీజన్ కొనసాగుతోంది. వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో నదులకు వరద నీరు భారీగా ప్రవహం ఉంది. ఏపీ సరిహద్దు లోని గౌతమీగోదావరిలో మత్స్యకారులవలకు పులసచేపలు పడుతున్నాయి. తాజాగా మత్స్యకారులు వలకు రెండు పులసలు పడ్డాయి. దీంతోయానాం రాజీవ్ వద్ద పులసలకువేలం వేయడంతో కేజీ 515 గ్రాములు ఉన్న పులసను మత్స్యకారుడు ఎదులయ్య రూ. 29 వేలు కొనుగోలు చేశారు. కేజీ 400 గ్రాములు ఉన్న మరో పులస రూ. 28వేలకు వేలంలో మరో వ్యక్తి కొనుగోలు చేశారు. ప్రస్తుతం గౌతమీ గోదావరిలో భారీగా ప్రవాహం ఉందని.. తగ్గిన తర్వాత మరిన్ని పులసలుదొరికే అవకాశం ఉందని వేలంలో పాల్గొన్న వారు అంటున్నారు. చూడాలి మరిన్ని పులసులు దొరుకుతాయేమో...?

## దెబ్బతిన్న వంతెన..



మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలోని మార్కొండ పుట్టి సమీపంలో ఉన్న చిట్టిగడ్డ వంతెన వరద ప్రవాహానికి దెబ్బతింది. దీంతో మక్కువ సాలురు మండలాలకు చెందిన సుమారు 20 గ్రామాల గిరిజన ప్రజలకు రాకపోకల అంతరాయం ఏర్పడింది. తుఫాను కారణంగా వచ్చిన వరదలకు ఈ వంతెన రెండు చోట్ల రంధ్రాలు పడడంతో పాటు, రక్షణగా నిర్మించిన స్తంభాలు కూడా కొట్టుకుపోయాయి. మంగళవారం రాత్రి వచ్చిన వరదకు వంతెన దెబ్బతిందని ఆ ప్రాంతాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టాలని నంద,తుండ, మార్కొండ పుట్టి పంచాయతీలకు చెందిన గిరిజనలు కోరుతున్నారు. పలుమార్లు శిథిలా వస్థకు చేరిన వంతెన గురించి విజ్ఞప్తులు చేశామని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఒం తిని నిర్మాణం జరిగాలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# సిక్కోలు తీరంపై అదాని కన్ను

**- భావనపాడు నుంచి ఎచ్చెర్ల వరకు విలువైన ఖనిజాలు**

**- శ్రీకూర్మం ప్రాంతంలో తవ్వకాలకు అదాని కంపెనీకి లైన్ క్లియర్!**



**శ్రీకాకుళం, తెలంగాణ దిశ :** సిక్కోలు తీరంపై అదాని కన్ను పడింది. తీర ప్రాంతం వెంబడి విస్తారమైన ఖనిజ సంపద ఉండడంతో, వాటిని తవ్వుకునేందుకు రంగం సిద్ధమైంది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మా ళి మండలం భావనపాడు నుంచి ఎచ్చెర్ల మండలం బొంతలకోడూ రు వరకు తీరంలో విలువైన ఖనిజ లోహాలు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎపిఎండిసి) పలుమార్లు నిర్వహించిన సర్వే, జిల్లా కలెక్టర్‌తో పలు సందర్భాల్లో నడిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు స్పష్టం చేస్తున్నాయి. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు మండలాల్లోని పలు ప్రాంతాలు, గార మండలం కళింగపట్నం, ఎస్.వత్స వలస, ఎచ్చెర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇలిమినేట్, రుటైల్, జిర్కాన్, గార్నెట్, సిలిమినేట్ తదితర ఖనిజాలు ఉన్నట్లు పలు సర్వేల్లో గుర్తించింది.

తొలుత శ్రీకూర్మం పంచాయతీ ఎస్.వత్సవలస ప్రాంతంలో 2,274.63 ఎకరాల్లో తవ్వకాలకు 2022లోనే ఎపిఎండిసికి ప్రభుత్వం అవార్డు పాస్ చేసింది. ఈ సంస్థ తరఫున అదాని గ్రూపునకు చెందిన అల్లూవియర్ హెవీ మినరల్స్ లిమిటెడ్ సంస్థ తవ్వకాలు సాగించేందుకు సిద్ధమైంది. దీనిపై విశాఖకు చెందిన సమతా అనేఎన్‌జిఒ సంస్థ 2022లో హైకోర్టులో ప్రజాప్ర యోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయడంతో తవ్వకాలకు బ్రేక్ పడింది. ఇటీవల హైకోర్టు ఆ పిల్‌ను ముగించడం తో అదాని కంపెనీ తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తోంది. బీచ్‌శాండ్ మైనింగ్‌పై సర్వే సమయంలోనే ఎస్.వత్స వలస గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు.

ప్రజలు వ్యతిరేకిస్తోన్నా.: జిల్లాలో తీర ప్రాంత వెంబడి టన్నుల కొద్దీ భార లోహాలు ఉండడంతో, వాటిని వెలికితీసి రవాణా చేసుకునేందుకు గతంలో పలు కంపెనీలు ప్రయత్నించాయి. ఆయా ప్రాంతాల్లోని స్థానికులు అడ్డుకోవడంతో తాత్కాలింగా నిలిచిపోయాయి. ఇప్పుడు వాటినీ అదానీ కంపెనీకే కట్టబెడతారన్న చర్చ నడుస్తోంది. భావనపాడు మినరల్ శాండ్ ప్రాజెక్టు పేరుతో ఏడాదికి పది మిలియన్

టన్నుల భార లోహాలు తవ్వకోవడంతోపా టు మినరల్ సెపరేషన్ ప్లాంట్ ఏర్పాటు కోసం ట్రైమెక్స్ హెవీ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేంద్ర ప్రభుత్వం 2015లో అనుమతి ఇచ్చింది. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరుమండలాల పరిధిలో4,470 ఎకరాలు లీజుకు ఇవ్వడా న్ని అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో కంపెనీ వెనక్కి తగ్గింది.

నిబంధనలకు తూట్లు!: ప్రభుత్వం మంజూరు చేసిన బీచ్‌శాండ్‌లో విలువైన ఖనిజాలతోపాటు రేడియోధార్మిక లోహాలు ఉండడంతో ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వమే తవ్వకాలు చేయాలని అప్పట్లో అనుమతులు ఆపేసింది. ప్రభుత్వం తాజాగా అదానికి కట్టబెట్టనున్న ఎస్.వత్సవలస బీచ్‌శాండ్ మైనింగ్‌లోనూ విలువైన లోహాలతోపాటు రేడియోధార్మిక మూలకాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలిమినైట్ ప్రాసెసింగ్‌లో మోనజైట్ అనే రేడియోధార్మిక పదార్థం వస్తుందని సమాచారం. ఈ మూలకాలు ఉండే చోట డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటమిక్ ఎనర్జీ తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా, వాటిని పక్కనపెట్టి ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సమీపంలోనే అటవీ భూములు: ప్రభుత్వం తాజాగా క్లియరెన్స్ ఇచ్చిన ఎస్.వత్సవలస బీచ్‌శాండ్ మైనింగ్ ప్రాంతంలో వందలాది ఎకరాల్లో అటవీ భూమి ఉంది. అక్కడికి సమీపంలోనే నగర వనం పేరుతో అటవీ శాఖ ప్రస్తుతం వందెకరాల ప్రాంతంలో పార్కును నిర్మిస్తోంది. పర్యాటకులకు, విద్యార్థులకు సముద్ర జల జీవరాశులు, పలురకాల మొక్కలు వంటి వాటిపై అవగాహన కల్పించి పర్యావరణంపై అవగాహన పెంచేందుకు అధ్యయన కేంద్రం తరహాలో దీన్ని నిర్మిస్తున్నారు. అటవీశాఖ అనుమతుల కోసం మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర అటవీశాఖమంత్రిని, బీచ్‌శాండ్ మినరల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వాలని గతేడాది ఆగస్టులో కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయడం గమనార్హం. బీచ్ కారిడార్

ప్రాజెక్టు అదాని కోసమేనా?: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతేడాది అక్టోబర్ 31న ఉచిత గ్యాస్ పంపిణీ పథకం కోసం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురంలో నిర్వహించిన సభలో భోగాపురం నుంచి మూలపేట వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తామంటూ ప్రకటించారు. ఇప్పుడు తాజాగా విశాఖపట్నం నుంచి మూలపేట వరకు బీచ్ కారిడర్ నిర్మిస్తామంటూ చెప్తున్నారు. విశాఖ జిల్లా భీముని పట్నంలోనూ 225.38 ఎకరాల్లో బీచ్‌శాండ్ తవ్వకాలను అదానికి కట్టబెట్టే అవకాశం ఉండడంతో బీచ్‌శాండ్ మినరల్స్ రవాణా కోసమే బీచ్ కారిడార్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్న ప్రచారం జరుగుతోంది. రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాల్లోనూ తవ్వకాలు: సిక్కోలు తీరంలోని పలు మండలాల్లో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. ఎచ్చెర్ల మండలం కుప్పిలి,కొయ్యాం, ధర్మవరం, బొంతలకోడూరు ప్రాంతంలో ఇలిమినే ట్, రుటైల్,జిర్కాన్, గార్నెట్ ఖనిజాలు ఉన్నట్టు 2016లోనే ఎపిఎండిసి అప్పటి జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చింది. ట్రైమెక్స్ కంపెనీ ఏడాదికి 14 మిలియన్ టన్నులు తవ్వుతుందని అందులో పేర్కొంది. చైనా, జపాన్ తదితర దేశాలకు ఎగుమతి చేయనుందని తెలిపింది. ప్రస్తుతం ట్రైమెక్స్ కంపెనీ పక్కకు తప్పుకోవడంతో అదీ రాబోయే రోజుల్లో అదాని కంపెనీకే దక్కొచ్చనే చర్చ నడుస్తోంది. కళింగపట్నం బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాజెక్టు పేరుతో గతంలో ట్రైమెక్స్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నా తవ్వకాలు ఆగాయి. ఈ ప్రాజెక్టు కూడా అదాని పరం కానుందనే ప్రచారం సాగుతోంది.

## టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం



**తిరుమల, తెలంగాణ దిశ :** టీటీడీకి విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకు చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సీఈవో గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామక్రిష్ణ, తిరుమల డీఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు ఉన్న భక్తులకు 8 గంటల్లో సర్వదర్శణం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 64,925 మంది భక్తులు దర్శించుకోగా 21,338 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.90 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహారాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివవ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఎ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడంతోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఎ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఎ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటీఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి.

## రెండు గ్రామాల్లో యూరియా పంపిణీ

**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** పాలకుర్తి మండలం లోని కన్నాల మరియు రాణా పూర్ గ్రామ రైతులకు 12 టన్నులు యూరియా కన్నాలకేంద్రం నందు ఎల్కలపల్లి క్లస్టర్ ఏఈఓ బి . శశిధర్ సన్న చిన్న కారు రైతులకు యూరియా సాఫీగా పంపిణీ చేయడం జరిగింది.270 బ్యాగులు రాగా రైతులను వరుస క్రమంలో నిల్చోబెట్టి సాయంత్రం వరకు 146 మందికి పంపిణీ చేశాము పంపిణ ప్రక్రియను ఏఓ బండి ప్రమోద్ కుమార్ పర్యవేక్షించారు.

# సినిమా..


## అఖండ 2 సస్పెన్స్ తీరేది ఎప్పుడు..?



నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న అఖండ 2 సినిమా అసలైతే సెప్టెంబర్ 25న రిలీజ్ లాక్ చేసుకున్నారు. టీజర్ తోనే సినిమాపై హ్యూజ్ బజ్ ఏర్పడేలా చేశారు మేకర్స్. సినిమాలో బాలయ్య మాస్ విధ్వంసంతో రికార్డులచెడుగుడు ఆడేస్తాడని అంటున్నారు. సం యుక్త మీనన్, ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్న అఖండ 2 కి మరోసారి థమన్ తన మాస్ డ్యూటీ చేస్తున్నాడట. అఖండ 2 సినిమాను దసరాకి రిలీజ్ ఫిక్స్ అనుకున్నారు. కానీ సినిమా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేసే క్రమంలో వి.ఎఫ్.ఎక్స్ వర్క్ ఇంకాస్త బాగా చేయాలని ఆలోచిస్తున్నారట. అందుకే హర్రి బర్రి అన్నట్టు కాకుండా సినిమాను అనుకున్న విధంగా అవుట్ పుట్ వచ్చే వరకు చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలో అనుకున్న సెప్టెంబర్ 25 రిలీజ్ డేట్ కూడా మారే అవకాశాలు ఉన్నాయట. ఐతే అఫీషియల్ గా చిత్ర యూనిట్ ఆ విషయాన్ని అనౌన్స్ చేయలేదు. ఐతే దసరా కి అదే సెప్టెంబర్ 25కి ఆల్రెడీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా రిలీజ్ ఫిక్స్ చేశారు. ఓజీ సినిమాను సుజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. దానయ్య డివివి భారీ బడ్జెట్ తో ఈ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రీసెంట్ గా జరిగిన వీరమల్లు ఈవెంట్ లో కూడా ఓజీఓజీ అనే కేకలు వేశారు. అఖండ2 వస్తుందో లేదోఅన్నది తెలియ దు కానీ ఓజీ మాత్రం తప్పనిసరిగా సెప్టెంబర్ 25 వచ్చి తీరుతుంది. అఖండ 2 రిలీజ్ డేట్ పై కన్ ఫ్యూజన్ ఇంకా కొనసాగుతూనే ఉంది. బోయపాటి శ్రీను ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ తో పనిచేస్తు న్నారని తెలుస్తుంది.

రిలీజ్ డేట్ముఖ్యం కాదుసినిమా ఆడియన్స్ ని అలరించేలా చేయడం ముఖ్యం. అందుకే అఖండ2 రిలీజ్ పై ఇంకా స్పష్టత తీసుకోలేదు. ఒకవేళ అఖండ 2 దసరా రేసు నుంచి తప్పుకుంటే మాత్రం పవర్ స్టార్ ఓజీకి కలిసి వచ్చినట్టే. ఐతే దసరాకి అఖండ 2 మిస్ అయితే తమిళ సినిమాలు ఏవైనా వచ్చే ఛాన్స్ ఉంది.

## సమంత వేలికి కనిపించిన స్పెషల్ రింగ్..




స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రస్తుతం సినిమాల్లో బిజీగా లేకపోయినా, ఆమె గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు పంచుకుంటూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉంటుంది. అయితే ఆమె దర్శకుడు రాజ్ నిడమోరు తో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు కొన్నాళ్లుగా నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరూ ఇటీవల అమెరికా వెకేషన్‌కు కలిసి వెళ్లినట్టు వార్తలు వచ్చాయి. అలాగే ఇటీవల ఒకే కారులో వీరిద్దరూ కనిపించడంతో ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందనే ప్రచారం ఊపందుకుంది.

అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ ఫొటో ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసింది. ఆ ఫొటోలో ఆమె ఒంటరిగా ఓ కేఫేలో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించింది. కానీ ఆ ఫొటోలో అసలు హైలైట్ ఆమె చేతి వేలిపై ఉన్న ఓ ప్రత్యేకమైన రింగ్. ఈ రింగ్ ఓవల్ షేప్‌లో ఉండగా, ఆ రింగ్‌పైన స్టోన్ చుట్టూ డైమండ్లు అలంకరించి ఉన్నాయి. డిజైన్ చక్కగా ఉండడంతో పాటు లైటింగ్‌లో మెరుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో ఎప్పుడు కూడా ఆమె చేతికి ఇలాంటి ప్రత్యేకమైన రింగ్ కనిపించలేదు. ఇది చూస్తే చాలామందికి ఒక డౌట్ వస్తుంది. ఈ రింగ్ రాజ్ నిడమోరు ఇచ్చిందా?

అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇది ఎంగేజ్‌మెంట్ రింగ్ అని కూడా కొందరు కామెంట్ చేస్తున్నారు. రాజ్–డీకే డైరెక్ట్ చేసిన ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2, సిటాడెల్: హనీ బన్నీ వంటి వెబ్‌సిరీస్‌లలో సమంత ప్రధాన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అప్పుడు నుంచే రాజ్‌తో ఆమె స్నేహం మొదలై, ఆ సంబంధం నెమ్మదిగా ప్రేమగా మారిందన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి.

## అతనికి ఇంప్రెస్ అయిన నయన్..!



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో మెగా మూవీకి సైన్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి 157 సినిమాలో చిరంజీవి సరసన నటిస్తుంది నయనతార. ఆల్రెడీ ఈ ఇద్దరు సైరా నరసింహారెడ్డి సినిమాలో కలిసి జత కట్టారు. ఆ తర్వాత మళ్లీ అనిల్ రావిపూడి సినిమాకు పనిచేస్తున్నారు. ఐతే పెళ్లి తర్వాత నయనతార చాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తుంది. ఇతర భాషల సినిమాలైతే మాక్సిమం కాదనేస్తుంది. కానీ చిరుతో సినిమా అది కూడా అనిల్ డైరెక్షన్ లో అనేసరికి ఆసక్తి చూపించింది. అనిల్ రావిపూడి సినిమా షూటింగ్ ఎంట్రీ తోనే నయనతార ఒక క్రేజీ వీడియోతో హాయ్ చెప్పింది. ఇక సినిమాలో ఆమె రోల్ కూడా క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. సినిమాలో చిరంజీవి పి.ఈ.టి మాస్టర్ గా కనిపిస్తాడట. నయన్ పాత్ర గురించి డీటైల్స్ బయటకు రాలేదు. ఐతే అనిల్ వర్కింగ్ స్టైల్ కి నయనతార ఫిదా అయ్యిందని టాక్. ఎందుకంటే అసలేమాత్రం మిస్ యూజ్ లేకుండా స్టార్ డేట్స్ ని వాడుతున్నాడట అనిల్ రావిపూడి. అందుకే నయనతారకి కూడా అతను బాగా నచ్చేశాడట. అనిల్ రావిపూడితో పనిచేసిన ఎవరైనా ఈ మాటే చెబుతారు. నయనతార తెలుగు సినిమా చేయాలనుకోవడమే షాకింగ్ థింగ్ అయితే.. సినిమా అనుకున్న విధంగా చక చకా కానివ్వడం చూసి ఆమె సర్ ప్రైజ్ అవుతుందట. స్టార్స్ ని డేట్స్ అడిగి.. దానికి ఒకటి రెండు రోజులు అదనంగా తీసుకునే డైరెక్టర్స్ ని చూశాం కానీ అనిల్ ఇచ్చిన స్టార్ డేట్స్ కి రెండు రోజుల ముందే షెడ్యూల్ పూర్తి చేస్తాడట. అందుకే అతని గురించి అందరు పాజిటివ్ గా చెప్పుకుంటున్నారు. నయనతార కూడా ఇంప్రెస్ అయ్యింది అంటే ఆమెను మళ్లీ మళ్లీ తన సినిమాల్లో తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

## వీరమల్లు గాయాలని ఓజీ తుడిచేస్తుందా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో బిజీగా ఉండడంతో ఆయన సినిమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదు. బ్రో చిత్రం తర్వాత మళ్లీ హరిహర వీరమల్లు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిత్రానికి భారీ ఎత్తున ప్రమోషన్స్ చేపట్టారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం పలు ఇంటర్వ్యూలు ఇచ్చాడు. ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లో సందడి చేశాడు. అయిన మూవీ రిలీజ్ అయ్యాక చిత్రం నిరాశ కలిగించింది. వీఎఫ్ఎక్స్ లో చేసిన మార్పులు కూడా సినిమాను నిలబెట్టలేకపోయాయి. ఫ్లాప్ టాక్ నుంచి బయటపడటానికి పవన్ కెరీర్‌లో మరో రీఎంట్రీలా ఓజీ కనిపిస్తోంది. ఓజీ – పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ఎట్టకేలకు రంగంలోకి దిగుతోంది. మొదటి నుంచీ భారీ అంచనాల మధ్య దూసుకెళ్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్ ఆగస్ట్ 2 నుండి మొదలు కానున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కంపోజ్ చేసిన తొలి సింగిల్ అదే టైటిల్ సాంగ్ కావడం విశేషం. ఈ పాటకు ప్రత్యేకమైన హైపే ఉంది. 'ఖుషి'లోని "ఏ మేరా జహా" పాటలా ఇందులో ఇంగ్లిష్ లిరిక్స్ కూడా మిక్స్ చేసినట్టు సమాచారం. గతంలో 'తమ్ముడు'లో రమణ గోగుల కంపోజ్ చేసిన "లుక్ అట్ మై ఫేస్ ఇన్ ద మిర్రర్" తరహాలో ఓ మోడర్న్ వైబ్ అందించనున్నారని తాజా లీక్స్ చెబుతున్నాయి. సంగీతం, లిరిక్స్ నెక్స్ట్ స్టేజ్‌లో ఉంటాయని టాక్. ఇక హరిహర వీరమల్లు వల్ల నిరాశ చెందిన పవన్ ఫ్యాన్స్ ఓజీపై మరింత ఆశలు పెట్టుకున్నారు. ఊహించిన ఫలితం హరిహర వీరమల్లుతో రాలేదన్న భాద వారిలో ఉంది. అయితే సెప్టెంబర్ 25న ఓజీ సినిమా థియేటర్లలోకి రావడం ఖాయమని డివివి ఎంటర్టైన్‌మెంట్స్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఏ పరిస్థితిలోనూ వెనక్కు తగ్గమన్న సంకేతాలు కూడా ఇస్తుంది. ఈ సినిమా ఫ్యాన్స్ జోష్‌ని తప్పక పెంచుతుందని అంటున్నారు . ఇప్పటికే చాలా ఏరియాల్లో ఓజీ డిస్ట్రిబ్యూషన్ హక్కుల కోసం టాప్ బయ్యర్లు పోటీ పడుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో దానయ్య నిర్ణయం తీసుకోలేదట. సాంగ్ రిలీజ్ తర్వాత మార్కెట్ ట్రెండ్ బట్టి నిర్ణయం తీసుకోవాలన్నది ఆయన స్ట్రాటజీ. రిలీజ్ కి ఇంకా 54 రోజులు మాత్రమే ఉండటంతో డివివి టీమ్ ప్రమోషన్లతో సోషల్ మీడియాను ఊపేస్తూ, హైప్ పెంచే పనిలో బిజీగా మారనుంది.

## ఎంత హైటున్న హీరో అయినా ఒకే!



టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే సింగిల్ తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది. సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీగా వైరల్ అవుతోంది. -సింగిల్- తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డండి కాదు.

## జాతీయ అవార్డ్ గ్రహీతలకి శుభాకాంక్షలు తెలియజేసిన చిరు..



తెలుగు సినిమాలు సత్తా చాటాయి. తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215